




తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



సంపుటి : 04 సంచిక : 541 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమాం 03- ఏప్రిల్ , 2025 పేజీలు : 16 వెల రూ.6/




# మోదీ దిగి రావాలి

42% బీసీ రిజర్వేషన్లకు అనుమతించాలి.. లేదంటే ప్రధాని గద్దె దిగాలి

ఉద్యమం దేశమంతా కార్చిచ్చులా వ్యాపిస్తుంది

బీసీల ఆగ్రహ జ్వాలలకు బీజేపీ మసి అవుతుంది

దేశాన్ని జాగృతపరుస్తాం.. అన్ని పార్టీల్ని ఏకం చేస్తాం

దిగిరాకపోతే.. గ్రామాల్లో మీ గద్దెలు కూలుతాయ్

అధికారం ఉందని ఆధిపత్యం చెలాయిస్తే ఊరుకోం

బీసీ ముసుగులో ఎక్కువకాలం ప్రభుత్వాన్ని ఏలలేరు

రిజర్వేషన్లకు అనుమతిస్తే సభ పెట్టి సన్మానం చేస్తాం

లేదంటే ఎర్రకోటపై జెండా ఎగరేసి సాధించుకుంటాం

బండి సంజయ్ ప్రాణాలొద్దు.. రిజర్వేషన్లు ఇస్తే చాలు

ఢిల్లీ బీసీ పోరుగర్జన సభలో సీఎం రేవంత్‌రెడ్డి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 : తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అనుమతించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. లేదంటే బీసీల ఆగ్రహ జ్వాలలకు బీజేపీ మసి అవుతుందని హెచ్చరించారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్లకు అనుమతి ఇవ్వకపోతే.. ఇది దేశమంతా కార్చిచ్చులా వ్యాపిస్తుందని, నిప్పురవ్వయి రగులుతుందని అన్నారు. “దేశం నలుమూలలా జాగృతం చేస్తాం. దేశంలోని అన్ని రాజకీయ పార్టీలను, సంఘాలను ఏకం చేస్తాం. మీరు ఢిల్లీ గద్దె మీద ఎలా ఉంటారో చూస్తాం. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇవ్వనందుకు తండ్రీ కొడుకుల ఉద్యోగాలు ఊడగొట్టినం. మీరు బీసీల రిజర్వేషన్లు ఇవ్వకపోతే చూస్తూ ఊరుకోం. మీరు మా డిమాండ్‌కు దిగి అయినా రావాలి. లేదంటే గద్దె దిగి అయినా పోవాలి. బీసీ ముసుగులో మీరు ఎక్కువకాలం ప్రభుత్వాన్ని ఏలలేరు” అని రేవంత్‌రెడ్డి అన్నారు. బీసీ రిజర్వేషన్లను దేశవ్యాప్తంగా అమలు చేస్తారో లేదో తమకు అవసరం లేదని, కానీ.. తెలంగాణలో అనుమతి ఇవ్వకపోతే మాత్రం ఎర్రకోటపై జెండా ఎగరేసి సాధించుకుంటామని ప్రకటించారు. విద్య, ఉద్యోగాలతోపాటు చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు పెంచుతూ తెలంగాణ శాసనసభ ఆమోదించిన బిల్లులను 9వ షెడ్యూల్‌లో చేర్చాలని కోరుతూ బుధవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన ‘బీసీ పోరుగర్జన’ సభలో సీఎం రేవంత్ ప్రసంగించారు. తమ నేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రలో భాగంగా కులగణన చేపట్టి కులాల లెక్కలు తేలుస్తామంటూ ప్రజలకు మాట ఇచ్చారని, దానిని తాము తెలంగాణలో అమలు చేశామని చెప్పారు. రాహుల్‌గాంధీ మాట ఇస్తే.. దానిని నిలబెట్టాల్సిన బాధ్యత ప్రతి కాంగ్రెస్

## వక్ఫ్ బిల్లుకు లోక్‌సభ ఓకే

అనుకూలంగా 226 ఓట్లు.. వ్యతిరేకంగా 163

ప్రతీ సవరణ మీద ఓటింగ్‌కు పట్టుబడిన విపక్షాలు

అర్ధరాత్రి దాటాక అన్ని సవరణలపై ఓటింగ్‌తో ఆమోదం

వక్ఫ్ బిల్లు పేరును ‘ఉమీద్’గా మార్చిన కేంద్రం

ప్రస్తుత చట్టంలోని సెక్షన్ 40 అత్యంత క్రూరమైనది

దాంతో ఏ భూమినైనా తమదేనని

వక్ఫ్ బోర్డు ప్రకటించవచ్చు

అలాంటి దారుణమైన సెక్షన్‌ను రద్దు చేశాం

లేదంటే పార్లమెంటు కూడా వక్ఫ్ ఆస్తే అంటారు!

జేపీసీ చేసిన అనేక సిఫారసులను పొందుపర్చాం

పేద ముస్లింల కోసం వక్ఫ్ ఆస్తులను వినియోగించాలి

బిల్లుపై చర్చలో మైనారిటీ వ్యవహారాల మంత్రి రిజిజు

బిల్లు రాజ్యాంగ విరుద్ధం: కాంగ్రెస్

ముస్లింలకు న్యాయం చేసేందుకే బిల్లు: అమిత్ షా

బిల్లు ప్రతులను చించివేసిన మజ్లిస్ ఎంపీ ఒవైసీ





## సీఎం వ్యాఖ్యలు పదో షెడ్యూల్‌ను ఎగతాళి చేయడమే

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించినా ఉప ఎన్నికలు రావంటూ సభలో రేవంత్ చేసిన వ్యాఖ్యలపై సుప్రీం ధ్వజం

అసెంబ్లీలో నేతల వ్యాఖ్యలకు పవిత్రత ఉంటుందని వ్యాఖ్య

మళ్లీ అలాంటి వ్యాఖ్యలు చేయొద్దని చెప్పాలంటూ సూచన

అనర్హత పిటిషన్లపై స్పీకర్ 4 ఏళ్లపాటు చర్య తీసుకోకున్నా, న్యాయస్థానాలు చేతులు కట్టుకు కూర్చోవాలా అని ఆగ్రహం

ఆర్టికల్ 142 ప్రకారం తాము చర్యలు తీసుకోవచ్చని వెల్లడి

సభాపతి నిర్ణయంపై సమీక్ష చేసే అధికారం కోర్టుకుంది

కానీ ఈ కేసులో స్పీకర్ ఏ నిర్ణయమూ తీసుకోలే: రోహత్గీ

ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై నేడూ విచారణ

## అంగన్వాడీల వేతనాన్ని రెట్టింపు చేయండి



న్యూఢిల్లీ, ఏప్రిల్ 2: అంగన్వాడీ కార్యకర్తలకు గౌరవ వేతనం రెట్టింపు చేయాలని, వారి కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కేంద్రానికి పార్లమెంటరీ స్థాయీ సంఘం సిఫారసు చేసింది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాజ్యసభ సభ్యుడు దిగ్విజయ్ సింగ్ అధ్యక్షతన విద్య, మహిళలు, శిశు, యువజన, క్రీడల స్థాయీ సంఘం ఈ మేరకు ఏకగ్రీవంగా ప్రతిపాదించింది. మహిళా, శిశు సంక్షేమాభివృద్ధి శాఖకు ఈ నివేదిక సమర్పించినట్టు కమిటీ చైర్మన్ దిగ్విజయ్ సింగ్ బుధవారం ‘ఎక్స్’లో వెల్లడించారు. ‘ఈ ఏడాది చివరినాటికి అంగన్వాడీలలో ఖాళీగా ఉన్న దాదాపు 2.13 లక్షల పోస్టులను భర్తీ చేయాలి’ అని కమిటీ సూచించినట్టు దిగ్విజయ్ వెల్లడించారు. గర్భిణీలకు అందించే మొత్తాన్ని రూ.5 వేలు నుంచి కనీసం రూ.6 వేలకు



## మరో 50 ఏఎంసీలకు నేడో రేపో చైర్మన్లు!

15 రోజుల్లో మిగిలినవీ భర్తీ..

వీటితోపాటే ఆలయ కమిటీలకు కూడా

నెలాఖరులోగా పీఏసీఎసల నియామకాలు

అమరావతి, ఏప్రిల్ 2 టీడీపీలో నామినేటెడ్ పోస్టుల భర్తీ ప్రక్రియ ఊపందుకుంది. వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్ల నియామకానికి టీడీపీ అధిష్ఠానం కసరత్తు కొలిక్కి వస్తోంది. మొత్తం 218 ఏంఎసీల్లో తొలి విడతగా గత నెల 28న 47 ఏఎంసీలకు చైర్మన్లను ప్రకటించారు.

## శాంతికి మేం సిద్ధం!

ఆపరేషన్ కగార్ నిలిపేస్తే.. కాల్పుల విరమణ

కగార్ ఓ నరమేధం.. 400 మంది హత్య

అమానుష చిత్రహింసలు పెట్టి, మహిళలపై గ్యాంగ్‌రేప్ చేసి చంపుతున్నారు

సొంత ప్రజలపై సైన్యం.. రాజ్యాంగవ్యతిరేకం

కార్పొరేట్లకు వనరుల అప్పగింత, దోపిడీ సుస్థిరం.. ఇవే ‘హిందూరాష్ట్ర’ లక్ష్యాలు

బ్రాహ్మణీయ హిందూ ఫాసిస్టు కేంద్రం, ఇతర రాష్ట్ర ప్రభుత్వాలే దోషులు

మావోయిస్టు పార్టీ బహిరంగ ప్రకటన



స్వంత మైదానంలో స్వంత మైదానంలో

## బెంగళూరుకు షాక్.. గుజరాత్ విజయం

మొదటి రెండు మ్యాచ్‌ల్లోనూ గెలిచి జోరుమీదున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తమ స్వంత మైదానం అయిన చిన్నస్వామి స్టేడియంలో తడబడింది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో ఆర్సీబీపై గుజరాత్ టైటాన్స్ ఘన విజయం సాధించింది. ఈ సీజన్‌లో బెంగళూరుకు తొలి షాకిచ్చింది.



# మోదీ దిగి రావాలి



గుజరాత్ సహా బీజేపీ అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలోనూ కులగణన చేయలేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దేశంలోనే తొలిసారిగా తెలంగాణలో బీసీల జనాభా 56.36 శాతంగా తేల్చామని, దేశానికి దిక్సూచిగా నిలుస్తున్నామని తెలిపారు. స్థానిక సంస్థల్లోనే కాకుండా.. విద్య, ఉద్యోగావకాశాల్లోనూ 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని భావిస్తున్నట్లు చెప్పారు. బీసీల నుంచి ఐఏఎస్, ఏపీఎస్ సహా అన్ని క్యాటగిరీల ఉద్యోగులు వచ్చి ప్రభుత్వ పాలనలో భాగస్వాములు కావాలని కాంగ్రెస్ ఆశిస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్రాభివృద్ధిలో బీసీలను ముందువరుసలో నిలిపేందుకే రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయించామన్నారు. బీసీలది ధర్మమైన కోరిక అని, దానిని నెరవేర్చడానికి ప్రభుత్వాలు ముందుకు రావాల్సిన బాధ్యత ఉందని సీఎం అన్నారు. కానీ, బీజేపీ అందుకు సిద్ధంగా లేదని, ఆ పార్టీ విధానపరమైన ఆలోచనే బలహీన వర్గాలకు వ్యతిరేకమని ఆరోపించారు. దేశంలో బలహీన వర్గాల లెక్క తేలాలని భావించి మొరార్జీ దేశాయ్ ఏర్పాటు చేసిన మండల్ కమిషన్‌పై బీజేపీ కుట్ర చేసి.. కమండల్ యాత్ర మొదలు పెట్టిందని రేవంత్ ఆరోపించారు. ఇప్పుడు ప్రధానిగా ఉన్న నరేంద్రమోదీ.. ఆ కమండల్ ప్రతినిధేనన్నారు. బలహీన వర్గాలను బలోపేతం చేయడానికి బీజేపీ వ్యతిరేకమన్నారు. అందుకే.. బలహీన వర్గాల లెక్క తేల్చాల్సి వస్తుందనే 2021లో చేయాల్సిన జనాభా లెక్కలను చేయలేదన్నారు. రాహుల్‌గాంధీ కులగణన చేయాలనడంతో 2025 వచ్చినా జనగణన చేయకుండా వాయిదా వేస్తున్నారని మండిపడ్డారు. ఇది బీసీల సమస్య మాత్రమే కాదని, యావత్ బహుజనుల సమస్య అని తెలిపారు. అందుకే.. బహుజనులంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు.

**ఆధిపత్యం చెలాయిస్తే ఊరుకోం...**

దేశ ప్రధానిగా మోదీ బలహీన వర్గాల ప్రజల గుండెచప్పుడు వినాలని, అంతేతప్ప.. చట్టం, అధికారం చేతిలో ఉందని ఆధిపత్యం చెలాయిస్తే ఊరుకునేది లేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తాము ఇతర రాష్ట్రాల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరడం లేదని, తెలంగాణలో అమలు చేసేందుకు అనుమతి కోరుతున్నామని చెప్పారు. ఈ విషయంపై తెలంగాణకు చెందిన కిషన్‌రెడ్డి, బండి సంజయ్, ధర్మపురి అరవింద్‌ను తమ వాళ్లు కలిసినా.. వారు స్పందించలేదని, అందుకే ఢిల్లీకి వచ్చామని అన్నారు.

బీసీలకు 42 రిజర్వేషన్లకు అనుమతిస్తే ప్రధాని మోదీని తానే తెలంగాణకు పిలిచి పార్టీలకతీతంగా 10 లక్షల మందితో బహిరంగ సభ ఏర్పాటు చేసి సన్మానం చేస్తానన్నారు. లేదంటే ఢిల్లీ నుంచి గల్లీల్లోకి వచ్చినప్పుడు తమ చేతికి దొరుకుతారని చెప్పారు. ప్రధాని గద్దె దిగిరాకుంటే, గ్రామాల్లో గద్దెలు కూలుతాయని హెచ్చరించారు. చట్టసభల్లో మెజారిటీ లేకపోయినా.. ఎన్నో చట్టాలు చేశారని, బీసీ రిజర్వేషన్లపై మాత్రం ఎందుకిలా వ్యవహరిస్తున్నారని ప్రశ్నించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రాణాలివ్వాల్సిన పనిలేదని, బీసీ రిజర్వేషన్లకు అనుమతిస్తే చాలునని రేవంత్ అన్నారు. తాము ఇక ఢిల్లీకి వచ్చేది లేదని, ప్రధాని మోదీయే గల్లీలకు రావాల్సి వస్తుందని చెప్పారు. "బీసీల ఆవేదనను మోదీ వినకుంటే మన బలమేంటో చూపించాలి. ధర్మమైన కోరిక కోసం 10 లక్షల మందితో పరేడ్ గ్రౌండ్‌లో ధర్మయుద్ధం ప్రకటించండి. మీకు నేను అండగా నిలుస్తాను. మన బలమేంటో చూపిద్దాం. మోదీ దిగిరాకుంటే.. మనల్ని తక్కువ అంచనా వేస్తే... ఎర్రకోట మీద జెండా ఎగరేద్దాం. రిజర్వేషన్లు సాధించుకుందాం" అని రేవంత్ అన్నారు.

**బీసీలకు బీజేపీ, బీఆర్‌ఎస్ సమాధానం చెప్పాలి**

తెలంగాణలో 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లుకు శాసనసభలో మద్దతు తెలిపిన బీజేపీ, బీఆర్‌ఎస్ ఢిల్లీలో ధర్నాకు ఎందుకు రాలేదని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. ఇందుకు ఆ రెండు పార్టీలు బీసీలకు సమాధానం చెప్పాలన్నారు. ఈడబ్ల్యూఎసతో 50 శాతం రిజర్వేషన్లు దాటొద్దనే నిబంధనకు కేంద్రమే మార్గం తెరిచిందని గుర్తు చేశారు. ఇప్పుడు బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పనతో ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు. కేంద్రం ఉద్దేశపూర్వకంగానే సహకరించడం లేదని ఆరోపించారు. కాగా, బీసీ రిజర్వేషన్లను తప్పుదారి పట్టించి, బీసీ కులాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం జరుగుతోందని మంత్రి కొండా సురేఖ అన్నారు. బీసీలందరూ ఒకటేనని, మళ్లీ అందులో కులాల లొల్లి వద్దని సూచించారు. కలిసికట్టుగా ముందుకెళ్లాలని కోరారు. టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. కులగణన, 42 శాతం రిజర్వేషన్లు సీఎం రేవంత్ రెడ్డి మొండిధైర్యం వల్లే సాధ్యమయ్యాయన్నారు. కాగా, తెలంగాణ ప్రజలకు కొట్లాట కొత్త కాదని, పోరాటాలు చేసైనా మన హక్కులు సాధించుకుందామని టీజేఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం పిలుపునిచ్చారు. కులగణన చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టం చేసి.. తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ప్రధాని మోదీ పేరుకే ఓబీసీ అంటున్నారని, కానీ.. బీసీలకు ఆయన చేసిందేమీలేదని మరో విప్ బీర్ల ఐలయ్య విమర్శించారు. ఎమ్మెల్సీ విజయశాంతి మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమం చేసి రాష్ట్రాన్ని సాధించినట్లుగానే బీసీ రిజర్వేషన్లనూ పట్టుపట్టి సాధించాలని పిలుపునిచ్చారు. ఎంపీ సురేష్ షెట్కార్, మాజీ ఎంపీలు అంజన్‌కుమార్ యాదవ్, వి.హనుమంతరావు, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముదిరాజ్ తదితరులు మాట్లాడారు.

# వక్ఫ్ బిల్లుకు లోక్‌సభ ఓకే

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2: వక్ఫ్ సవరణ బిల్లు–2024ను లోక్‌సభ ఆమోదించింది. ఈ బిల్లుకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు తీవ్ర స్థాయిలో ఆందోళనకు దిగాయి. వారి నిరసనల నడుమ బుధవారం కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు సభలో ఈ బిల్లును ప్రవేశపెట్టారు. వక్ఫ్ బిల్లు పేరును 'యూనిఫైడ్ వక్ఫ్ మేనేజ్‌మెంట్ ఎంపవర్‌మెంట్, ఎఫిషియన్సీ అండ్ డెవలప్‌మెంట్ (యూఎంఈఈడీ–ఉమీద్)'గా మార్చినట్లు వెల్లడించారు. సంయుక్త పార్లమెంటు కమిటీ (జేపీసీ) చేసిన అనేక సిఫారసులను కూడా బిల్లులో పొందుపర్చినట్లు తెలిపారు. జేపీసీ సిఫారసులను బిల్లులో చేర్చలేదన్న ప్రతిపక్షాల వ్యాఖ్యలు పూర్తిగా అవాస్తవమన్నారు. ఈ బిల్లుపై అన్ని వర్గాల అభిప్రాయాలు తీసుకున్నామని వెల్లడించారు. ఈ బిల్లును తీసుకురాకపోతే.. పార్లమెంట్ భూమిని కూడా వక్ఫ్ ఆస్తిగా చెబుతారని విమర్శలు గుప్పించారు. బిల్లుపై అర్ధరాత్రి వరకూ అధికార, ప్రతిపక్షాల మధ్య వాడీవేడి చర్చ జరిగింది. అనంతరం మూజువాణీ ఓటుతో 'ఉమీద్'ను ఆమోదించేందుకు స్పీకర్ ప్రయత్నించారు. అందుకు విపక్షాలు అభ్యంతరం తెలపడంతో ఓటింగ్ జరిపారు. అనుకూలంగా 226, వ్యతిరేకంగా 163 ఓట్లు వచ్చాయి.విపక్ష సభ్యులు తాము ప్రతిపాదించిన ప్రతి సవరణపైనా ఓటింగ్ జరగాలని పట్టుబట్టారు. అన్ని సవరణలపై ఓటింగ్ జరపడంతో ఆమోదం లభించేసరికి అర్ధరాత్రి దాటింది. బిల్లుపై చర్చ సందర్భంగా కిరణ్ రిజిజు మాట్లాడుతూ.. ఈ బిల్లు మతానికి సంబంధించినది కాదని, కేవలం ఆస్తుల విషయాలకు సంబంధించినదేనని స్పష్టం చేశారు. వక్ఫ్ బిల్లులోని అత్యంత క్రూరమైన సెక్షన్ 40 రద్దు కానుందన్నారు. ఈ సెక్షన్ కారణంగా ఏ భూమినైనా తమదేనని ప్రకటించుకునే హక్కు వక్ఫ్ బోర్డు, ట్రైబ్యునల్‌కు ఉందని.. దీన్ని కొందరు తమ స్వార్థ ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేశారని ఆరోపించారు. ఇంతటి దారుణమైన సెక్షన్‌ను తాము తొలగించామని చెప్పారు. కొందరు ప్రతిపక్ష నేతలు చెబుతున్నట్లుగా ముస్లిం వర్గాలకు చెందిన ఏ భూమినీ తాము లాగేసుకోబోమని స్పష్టం చేశారు. "పేద ముస్లింల కోసం వక్ఫ్ ఆస్తులను ఉపయోగించాలి. వారిని అలా వదిలేయకూడదు. వారి ఉన్నతి కోసం మోదీ ప్రభుత్వం ఏవైనా చర్యలు తీసుకుంటే ఎందుకు వ్యతిరేకిస్తున్నారు? ముస్లిం ప్రతినిధులు ఆ బిల్లును ఆహ్వానించారు. వీలైనంత త్వరగా దీనికి ఆమోదం లభించాలని ఆ వర్గంలోని పేదలు కోరుకుంటున్నారు. అలాగే రిజిస్టర్ చేసిన ఆస్తి విషయంలో ఎవరూ జోక్యం చేసుకోరు. ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలతో ముస్లిం మహిళలు, పిల్లలకు హక్కులు దక్కుతాయి.ప్రభుత్వ భూమి విషయంలో వివాదం తలెత్తితే కలెక్టర్ కంటే పైస్థాయి అధికారి తీర్పు ఇవ్వాలంటూ జేపీసీ చేసిన ప్రతిపాదనను మేం అంగీకరించాం" అని రిజిజు స్పష్టం చేశారు. "బిల్లు గురించి విపక్షాలు అసత్య ప్రచారం చేశాయి. 1954లో తొలిసారి వక్ఫ్ చట్టం అమల్లోకి వచ్చింది. అది అప్రజాస్వామికం అని ఆనాడు ఎవరూ చెప్పలేదు. తాజా బిల్లును పరిశీలించిన జేపీసీకి అభినందనలు. ఈ బిల్లు తీసుకురాకపోతే.. కొందరు పార్లమెంట్ భవనాన్ని కూడా వక్ఫ్ ఆస్తిగా పేర్కొంటారు" అని కేంద్ర మంత్రి వ్యాఖ్యానించారు. పార్లమెంట్ భవనం, దాని పరిసర ప్రాంతాలు వక్ఫ్ ఆస్తికి సంబంధించినవని గతంలో ఏఐయూడీఎఫ్ చీఫ్ బద్రుద్దీన్ అజ్మల్ అన్నారు. దానికి స్పందనగానే రిజిజు ఈ వ్యాఖ్యలు చేశారు. టెక్నాలజీని ఉపయోగించుకునేందుకు ఈ బిల్లు తోడ్పడుతుందని, వక్ఫ్ ఆస్తులన్నీ డిజిటల్ పోర్టల్‌లో ఉంటాయని, ఎవరూ ఆక్రమించేందుకు ఆస్కారం ఉండదని రిజిజు చెప్పారు. బిల్లును గురువారం రాజ్యసభలో ప్రవేశపెట్టనున్నారు.

**దౌర్జన్యపూరితం: కాంగ్రెస్**

వక్ఫ్ సవరణ బిల్లుపై చర్చ సందర్భంగా కాంగ్రెస్ సభ్యుడు కేసీ వేణుగోపాల్ కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. బిల్లును వ్యతిరేకించారు. కేంద్రం దౌర్జన్యపూరితంగా బిల్లును తెస్తోందని ఆరోపించారు. సభలో ప్రవేశపెట్టే బిల్లుకు సవరణలు ప్రతిపాదించే హక్కు సభ్యులకు ఉంటుందన్నారు. సవరణలకు కనీస సమయం ఇవ్వకుండా హడావుడిగా ప్రవేశపెట్టారని ఆక్షేపించారు. మోదీ సర్కారు ఆరెస్సెస్ అజెండాను అమలు చేస్తోందని విమర్శించారు. లోక్‌సభలో కాంగ్రెసపక్ష ఉప నేత గౌరవ్ గొగోయ్ మాట్లాడుతూ.. వక్ఫ్ బిల్లు రాజ్యాంగ విరుద్ధమని చెప్పారు. బిల్లు కేవలం పాలనాపరమైన మార్పులకు సంబంధించినది కాదని.. మైనారిటీ వర్గాలను అవమానించడం, భారత సమాజాన్ని విభజించడమేనని చెప్పారు.కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలను కేంద్ర హోం మంత్రి అమిత్ షా తిప్పికొట్టారు. "జేపీసీ వేయాలన్నదే మీరు. కమిటీ సూచించిన మార్పులుచేర్పులను అంగీకరించకపోతే జేపీసీని ఎందుకు ఏర్పాటు చేయమన్నారు" అని ప్రశ్నించారు.

వక్ఫ్ భూముల విషయంలో అవినీతిని అడ్డుకొని, పేద ముస్లింల భూమిని కాపాడడమే ఈ బిల్లు ఉద్దేశమని తెలిపారు. వక్ఫ్ అంటే అరబిక్‌లో అల్లా పేరుతో దానం అని అర్థమని, అది దాతృత్వ కార్యక్రమని చెప్పారు. మీది కాని భూమిని దానం చేయడాన్ని దాతృత్వమని అనరని గుర్తుచేశారు.

**అమిత్ షా, అఖిలేశ్ వ్యంగ్యాస్త్రాలు**

వక్ఫ్ సవరణ బిల్లుపై లోక్‌సభలో చర్చ సందర్భంగా సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ మాట్లాడారు. "ప్రపంచంలో అతిపెద్ద పార్టీ తన అధ్యక్షుడిని ఎన్నుకోలేకపోతోంది" అని బీజేపీని ఉద్దేశించి ఎద్దేవా చేశారు. "అఖిలేశ్ నవ్వుతూ ఓ విషయం చెప్పారు. నేను కూడా అలాగే సమాధానం ఇస్తా. కొన్ని పార్టీల నాయకత్వం ఐదుగురి చేతుల్లోనే ఉంటుంది. వారి నుంచే అధ్యక్షుడిని నియమించుకుంటారు. కానీ, మేం 12–13 కోట్ల మంది పార్టీ సభ్యుల నుంచి ఒకరిని ఎంపిక చేసుకోవాలి. అందుకు సమయం పడుతుంది. మీకు అలాంటిదేం అక్కర్లేదు. ఎందుకంటే మరో 25 ఏళ్లు మీరే పార్టీ అధ్యక్షుడిగా కొనసాగుతారు" అని షా బదులిచ్చారు.

**ముస్లింలపై యుద్ధం ప్రారంభించిన మోదీ సర్కారు: ఒవైసీ**

వక్ఫ్ బిల్లుపై చర్చ సందర్భంగా మజ్లిస్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ బిల్లును ముస్లింలపై దాడిగా అభివర్ణించారు. మోదీ ప్రభుత్వం మసీదులు, దర్గాలు, మదర్సాలు, ముస్లింల స్వేచ్ఛపై యుద్ధాన్ని ప్రారంభించిందన్నారు.

# సీఎం వ్యాఖ్యలు పదో షెడ్యూల్‌ను ఎగతాళి చేయడమే



సంరక్షకులుగా ఉన్న ఈ దేశ కోర్టులు నిస్సహాయంగా ఉండిపోవాల్సిందేనా? ఇది ముమ్మాటికీ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసినట్టే. స్పీకర్ మా అభ్యర్థనకు స్పందించకుంటే ఆర్టికల్ 142 ప్రకారం చర్యలకు ఉపక్రమించే అధికారం మాకు ఉంటుంది. గతంలో ఒక స్పీకర్‌ను కోర్టుకు పిలిపించామని మరిచిపోవద్దు.

**- సుప్రీంకోర్టు ధర్మాసనం**

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 : గత ప్రభుత్వ హయాంలో పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో ఏం జరిగిందో ఇప్పుడూ అదే జరుగుతుందని.. రాష్ట్రంలో ఉప ఎన్నికలు రావని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలను సుప్రీం కోర్టు తప్పుపట్టింది. నిజంగానే నిండు సభలో సీఎం ఆ వ్యాఖ్యలు చేసి ఉంటే.. రాజ్యాంగంలోని (ప్రజాప్రతినిధుల ఫిరాయింపులకు సంబంధించిన) 10వ షెడ్యూలును అపహాస్యం చేయడం కిందికే వస్తుందని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ ఏజీ మాసిహతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెసలోకి ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేసేలా స్పీకర్‌ను ఆదేశించాలని కోరుతూ దాఖలైన మూడు వేర్వేరు పిటిషన్లపై బుధవారం సుప్రీం ధర్మాసనం విచారణ జరిపింది. బీఆర్‌ఎస్ నేత పాడి కౌశిక్‌రెడ్డి తరపున వాదనలు వినిపించిన సీనియర్ అడ్వొకేట్ ఆర్యామ సుందరం.. మార్చి 26న అసెంబ్లీలో స్పీకర్ సాక్షిగా సీఎం చేసిన వ్యాఖ్యలను ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. స్పీకర్ తరఫున వాదనలు వినిపించిన సీనియర్ అడ్వొకేట్ ముకుల్ రోహత్గీ ఈ సమయంలో జోక్యం చేసుకుని.. జరుగుతున్న విచారణ అసెంబ్లీ ప్రొసీడింగ్స్ గురించి కాదన్నారు. దీనికి జస్టిస్ గవాయ్.. "ఎక్కడో రామ్‌లీలా మైదానంలో అన్నమాటలకు, చట్టసభలో మాట్లాడే మాటలకు తేడా ఉంది. అసెంబ్లీలో ఒక రాజకీయ నాయకుడు మాట్లాడుతున్నాడంటే దానికి ఒక పవిత్రత ఉంటుంది. సభలో ఒక మంత్రి ఏదైనా ప్రకటన చేస్తే.. చట్టాన్ని నిర్వచించడానికి ఆ ప్రకటనను ఆధారంగా చేసుకోవచ్చంటూ గతంలో కొన్ని తీర్పులు కూడా వచ్చాయి" అన్నారు. దీనికి రోహత్గీ.. తాను ముఖ్యమంత్రి తరఫున వాదనలు వినిపించడానికి రాలేదని చెప్పగా.. "మిస్టర్ రోహత్గీ గతంలో మీరు మరోకేసులో ఇదే సీఎం తరఫున వాదనలు వినిపించారు. ఆ విషయాన్ని మర్చిపోవద్దు. మరోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేయొద్దని ఆయనకు చెప్పండి." అని జస్టిస్ గవాయ్ అన్నారు. తాము ధిక్కరణ నోటీసులు ఇవ్వడానికి ఆలోచిస్తాం తప్ప ఆ అధికారాలు లేనివాళ్లమైతే కాదని ఆయన వ్యాఖ్యానించారు.

# శాంతికి మేం సిద్ధం!

హైదరాబాద్, ఏప్రిల్ 2 కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 'ఆపరేషన్ కగార్' పేరుతో కొనసాగిస్తున్న నరమేధాన్ని నిలిపివేస్తే.. శాంతిచర్చలకు, కాల్పుల విరమణకు తాము సిద్ధంగా ఉన్నామని భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) ప్రకటించింది. ఛత్తీసగఢ్, మహారాష్ట్ర (గడ్చిరోలి), ఒడిశా, ఝార?ండ్, మధ్యప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో చేస్తున్న హత్యాకాండలను నిలిపివేయాలని, బస్తర్‌లోని సాయుధ బలగాలను బ్యారక్‌లకే పరిమితం చేయాలని, కొత్త క్యాంపుల ఏర్పాటును ఆపాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ పార్టీ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ పేరిట గత నెల 28వ తేదీన విడుదల చేసిన బహిరంగ ప్రకటన బుధవారం వెలుగులోకి వచ్చింది. మార్చి 24వ తేదీన హైదరాబాద్‌లో 'కేంద్ర ప్రభుత్వం– మావోయిస్టు పార్టీ బేషరతుగా కాల్పుల విరమణ ప్రకటించి శాంతిచర్చలు జరపాలి' అన్న అంశంపై 'శాంతిచర్చల కమిటీ' నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశాన్ని స్వాగతిస్తున్నామని అభయ్ పేర్కొన్నారు. శాంతి చర్చలకు తాము తొలి నుంచీ సిద్ధంగా ఉన్నామన్నారు. 'గత ఏడాది జనవరిలో బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు బీజేపీ ప్రభుత్వం, విప్లవోద్యమం ఉనికిలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఆపరేషన్ కగార్ పేరిట ప్రజలపై ప్రతీఘాతక యుద్ధాన్ని ప్రారంభించాయి. ప్రజలను మోసగించడానికి ఛత్తీసగడ్ హోంమంత్రి విజయ్‌శర్మ.. మావోయిస్టులతో చర్చలకు సిద్ధమని ప్రకటించారు. దీనిపై మా పార్టీ దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ మీడియా ప్రతినిధి వికల్ప్ స్పందిస్తూ.. చర్చలకు తాము కూడా సిద్ధమని రెండుసార్లు తెలిపారు. కానీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎటువంటి సమాధానం ఇవ్వలేదు. పైగా, గత 15 నెలలుగా కగార్ పేరిట ఆదివాసీలపై, ప్రజలపై యుద్ధం చేస్తున్నాయి' అని అభయ్ వివరించారు. ఛత్తీసగడ్‌లో జరుపుతున్న నరమేధం కారణంగా.. ఇప్పటివరకూ మావోయిస్టు పార్టీకి చెందిన 400 మందికి పైగా వివిధ స్థాయిల నాయకులు, కార్యకర్తలు, సభ్యులు హత్యకు గురయ్యాయరని తెలిపారు. వీరిలో మూడొంతుల మంది ఆదివాసీలేనన్నారు. తమ పార్టీకి చెందిన వేలాదిమందిని అరెస్టు చేశాన్నారు.

# మెగా డీమార్ట్ లో దారుణం.

**-చాక్లెట్ తిన్నాడన్న అక్కాసుతో బాలుడిని రూమ్ లో బంధించి చితకబాదిన యజమాని.**

**-జువైనల్ జస్టిస్ యాక్ట్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు.**




అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మెగా డీమార్టులో దారుణ ఘటన చోటుచేసుకుంది. తెలియక చేసిన తప్పుకు నరకం చూపిన యాజమాన్యం. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇబ్రహీంపట్నం మంచాల రోడ్ లో ఉన్న మెగా డీమార్ట్ లోకి వచ్చిన ఓ బాలుడు చాక్లెట్ తిన్నాడన్న అక్కాసుతో మెగా డీమార్ట్ యజమాని ఆ బాలుడిని చితకబాదినట్లు తెలిపారు. అంతే కాకుండా మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు మెగా డిమార్ట్ యాజమాన్యం, బాలుడిని రూమ్ లో నిర్బంధించారు. మంచాల మండలం నోముల బీసీ హాస్టల్ లో చదువుతున్న బాలుడు తెలిసి తెలియక చేసిన చిన్న తప్పుకు రూమ్ లో మెగా డి మార్ట్ యజమాన్యం ముజాహిర్, బషీర్, చింటూ, సమీర్, రాకేష్ లు బంధించి చిత్రహింసలు పెట్టారు.స్థానికుల సమాచారంతో కదిలిన పోలీస్ యంత్రాంగం బాలుడిని చిత్ర హింసలకు గురిచేసిన మెగా డీమార్ట్ యాజమాన్యంపై హాస్టల్ డిప్యూటీ వార్డెన్ జె.మధు ఫిర్యాదుతో ఇబ్రహీంపట్నం పోలీసులు జువైనల్ జస్టిస్ యాక్ట్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మెగా డీమార్ట్ ని వెంటనే మూసివేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# తెలంగాణలో పేదల బతుకులు మారుతున్నాయి..

**-సన్న బియ్యం పంపిణీ పేదలకు వరం**

**-వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి.**



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.

వనపర్తి పట్టణంలో 1,9,20 వ నెంబర్ రేషన్ షాప్ లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు సన్న బియ్యం పథకంలో రాష్ట్రంలో నిరుపేదల కడుపు నింపిన వ్యక్తి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి  అని వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి  అన్నారు వనపర్తి పట్టణంలో 1, 9 ,20, నెంబర్ ప్రభుత్వ చౌక దుకాణంలో బుధవారం రోజు ఆహార భద్రత కార్డు కలిగిన కుటుంబాలకు వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి సన్న బియ్యం పంపిణీ చేశారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి  తెలంగాణలో అధికారంలోకి వచ్చినాక పేదల బతుకులు మారుతుంటే ప్రతిపక్షాలు చూసి.తట్టుకోలేకపోతున్నాయని విమర్శించారు.పేదల అభివృద్ధికి హస్తం ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని గతంలో ఆహార భద్రత పథకాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోయే విధంగా పాలన కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ ఎంఆర్ఓ ప్రభుత్వ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణి పథకం చారిత్రాత్మక నిర్ణయం.



అక్షర విజేత :మిడ్జిల్

రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి  సారథ్యంలో పేదప్రజల సంక్షేమంలో భాగంగా రేషన్ కార్డ్ లబ్ధిదారులకు నాణ్యమైన బియ్యాన్ని అందించే లక్ష్యంతో జడ్చర్ల  ఎమ్మెల్యే  జనంపల్లి అనిరుద్ రెడ్డి  అదేశాల మేరకు వేముల గ్రామంలో లబ్ధిదారులకు “సన్న బియ్యం పంపిణీ” కార్యక్రమం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మంద జంగయ్య  మాజీ ఎంపిటిసి యశోద పాండు  సీనియర్ నాయకులు రఘుపతి రెడ్డి కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు బండారి కృష్ణయ్య గౌడ్ రాస మల్ల మైసయ్య మాజీ ఎంపిటిసి రాసమాల చెన్నయ్య మాలే లింగమయ్య గౌడ్ డీలర్  లలిత వీరారెడ్డి ప్రభాకర్ గౌడ్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ సెక్రటరీ ప్రేమ్ రాజ్ ఇరుకుల రవి ఎండి పాషా ఆకుల శీను బుచ్చయ్య కృష్ణయ్య రాసమల్ల వెంకటయ్య శేఖర్ మంద వెంకటయ్య బండారి జంగయ్య గౌడ్ ఆకుల బుచ్చి రాములు  మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు ఘన నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్







అక్షర విజేత ఖమ్మం :

శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఘన నివాళులు అర్పించారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించిన శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొని, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి ఆశయ సాధనకు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, జిల్లా బీసి అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, గౌడ సంఘం నాయకులు మిత్రు గౌడ్, అంజయ్య, ప్రతినిధులు, ఇతర ప్రజా ప్రతినిధులు, కలెక్టరెట్ పరిపాలన అధికారి ఎన్. అరుణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యువ వికాసం అమలుకు అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి





**-ఏప్రిల్ 14 వరకు యువ వికాసం దరఖాస్తుల స్వీకరణ.**

**-మండల కార్యాలయాల్లో ఆన్ లైన్ దరఖాస్తుల నమోదుకు సహాయకుల ఏర్పాటు.**

**-లాభదాయకమైన యూనిట్లు ఏర్పాటు చేసేలా అవగాహన కల్పించాలి.**

**-రాజీవ్ యువ వికాసంపై మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్.**

అక్షర విజేత ఖమ్మం :

యువ వికాసం అమలుకు అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, రాజీవ్ యువ వికాసంపై అదనపు కలెక్టర్ లు  డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులతో కలిసి మండల స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలివివిధ కార్పొరేషన్ల క్రింద 50 వేల నుంచి 4 లక్షల రూపాయల వరకు స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటు కొరకు రాజీవ్ యువ వికాసం పథకం క్రింద దరఖాస్తులు స్వీకరిస్తున్నామని అన్నారు.  ఏప్రిల్ 14 వరకు రాజీవ్ యువ వికాసం పథకం క్రింద ఓబిఎంఎంఎస్ పోర్టల్ లో దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. ఎంపిడిఓ, తహసిల్దార్ కార్యాలయంలో డేటా ఎంట్రీ ఆపరేటర్ ను మంచి కంప్యూటర్, ఇంటర్నెట్ కనెక్షన్ తో ఏర్పాటు చేయాలని, ప్రజలకు ఆన్ లైన్ దరఖాస్తు చేసుకునేందుకు సహకారం అందించాలని అన్నారు. గ్రామాలలో రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన డాక్యుమెంట్ లపై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు.  ఆధార్, కుల ధృవీకరణ పత్రం, రేషన్ కార్డు లేదా ఆదాయ ధృవీకరణ పత్రం (గ్రామీణ ప్రాంతాల్లో లక్షన్నర లోపు, పట్టణ ప్రాంతాలలో 2 లక్షల లోపు) మొదలైనవి అవసరమని అన్నారు.  తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన కుల ధృవీకరణ పత్రాలు మాత్రమే యాక్సెప్ట్ చేయడం జరుగుతుందని, లబ్దిదారులకు అర్హత ఉంటే తహసిల్దార్ ఫాస్ట్ ట్రాక్ లో అవసరమైన సర్టిఫికెట్ జారీ చేయాలని కలెక్టర్ సూచించారు.  లబ్దిదారులకు అవసరమైన బ్యాంకు ఖాతాలు ప్రారంభించాలని అన్నారు. మనకు వచ్చిన దరఖాస్తులను అధికారులు పరిశీలించి ప్రాక్టికల్ గా నడిచే యూనిట్ల స్థాపనకు చర్యలు తీసుకోవాలని అన్నారు.  లబ్దిదారులకు నడిచే యూనిట్లపై ప్రచారం కల్పించాలని అన్నారు. ప్రజావాణి తరువాత సమావేశం నిర్వహించి దరఖాస్తుల స్క్రూటిని, చేపట్టాల్సిన చర్యల పై చర్చించాలని అన్నారు.సెక్టార్ స్పెసిఫిక్ యూనిట్ లను సంబంధిత అధికారులు తప్పనిసరిగా సర్టిఫై చేయాలని కలెక్టర్ తెలిపారు. ఏప్రిల్ 14 తర్వాత రాజీవ్ యువ వికాసం క్రింద వచ్చిన దరఖాస్తులు, ప్రతి మండలంలో నిర్దేశించుకున్న లక్ష్యాలను  సరి చూసుకుని స్క్రూటినీ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.మండల స్థాయిలో ధృవీకరించిన దరఖాస్తులలో కొంత శాతం జిల్లా స్థాయి అధికారులు మరొకసారి పర్యవేక్షిస్తారని  కలెక్టర్ తెలిపారు. జూన్ నెల నాటికి యూనిట్ల గ్రౌండింగ్ కోసం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రాజీవ్ యువ వికాసం పథకం కోసం సంబంధిత లబ్దిదారులు లేదా కుటుంబ సభ్యులు మాత్రమే దరఖాస్తు చేయాలని, ఇతరులు దరఖాస్తు చేయడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. పబ్లిక్ తో ఇంటరాక్ట్ అయ్యే సమయంలో ఓపిక ఉన్న అధికారులను పెట్టాలని అన్నారు.ఈ సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఇంచార్జ ఇడి నవీన్ బాబు, జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిణి ఎన్. విజయలక్ష్మీ, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డా. బి. పురంధర్, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, బ్యాంక్ అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు,  మండల ప్రత్యేక అధికారులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రజతోత్సవ సభను విజయవంతం చేయాలి..చల్లా ధర్మారెడ్డి,మాజీ ఎమ్మెల్యే..

అక్షర విజేత/పరకాల ప్రతినిధి

ఈ నెల 27 న ఎల్కతుర్తిలో జరిగే రజతోత్సవ సభకు తరలి రావాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి  బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు,అభిమానులకు,ప్రజలకు పిలుపునిచ్చారు.బుధవారం హనుమకొండలోని వారి నివాసంలో నియోజకవర్గంలోని పరకాల మున్సిపాలిటీ,పరకాల,నడికూడా,ఆత్మకూరు,దామెర,గీసుగొండ,సంగేమ్ మండలాల మరియు %+ఔవీజ% పరిధిలోని 15,16,17 డివిజన్లలోని సమన్వయ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా

చల్లా ధర్మారెడ్డి  మాట్లాడుతూ..

- మోసపూరిత హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది.
- అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలు మరిచి ప్రజలను మోసం చేసింది.
- నేడు గ్రామాలలో కాంగ్రెస్ నాయకులు తిరిగలేని పరిస్థితుల్లో ఉన్నారు.
- 15 నెలల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వచ్చిన వ్యతిరేకతకు బయపడే స్థానిక సంస్థ ఎన్నికలకు పోవడంలేదు.
- స్థానిక సంస్థ ఎన్నికలు ఎప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధిచెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు.
- బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అందరూ మరికొంత



కాలం ఓపిగ్గా ఉండాలి.సమన్వయంతో ఉండాలి.
- కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను ప్రజలకు తెలపాలి.
- పార్టీ బలోపేతం కోసం పనిచేసే ప్రతికార్యకర్తకు పార్టీ అండగా ఉంటుంది.
- ఎవరి బెదిరింపులకు భయపడాల్సిన అవసరంలేదు.
- ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటాం..ప్రజలకు అండగా ఉంటాం.
- ఈ నెల 27న ఎల్కతుర్తి శివారులో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు భారీ సంఖ్యలో నియోజకవర్గం  నుండి తరలి వెళ్దాము.
- రేపటి నుండి ఆయా మండలాల సమన్వయ కమిటీ సభ్యులు గ్రామాలలోకి వెళ్లి సమావేశాలు నిర్వహించాలి.
- ఏ గ్రామం నుండి ఎంతమంది పార్టీ శ్రేణులు సభకు వస్తున్నారో,కావాల్సిన వాహనాలు ఎన్నో జాబితా సిద్ధం చేసి ఇవ్వాలి.ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపాలిటీ,పరకాల,నడికూడా,ఆత్మకూరు,దామెర,గీసుగొండ,సంగేమ్ మండలాల మరియు పరిధిలోని 15,16,17 డివిజన్ల సమన్వయ కమిటీ సభ్యులు,మండల అదేకాశులు,కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత బియ్యంలో 90 శాతం కేంద్ర ప్రభుత్వం వాటా.





**-కాంగ్రెస్ నాయకులు ఓటు బ్యాంకు రాజకీయాలు మానుకోవాలి.**
**-కరోనా కష్టకాలం నుండి పేద ప్రజలకు ఉచిత బియ్యం అందిస్తున్న కేంద్ర ప్రభుత్వం.**
**-బిజెపి రాష్ట్ర నాయకులు మాజీ కౌన్సిలర్ ముత్యాల భాస్కర్.**

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

ఉచిత సన్నబియ్యంలో 90 శాతం వాటా కేంద్ర ప్రభుత్వం మే అందిస్తుందని కాంగ్రెస్ నాయకులు ఓటు బ్యాంకు రాజకీయాలు మానుకొని రేషన్ కార్డులలో నరేంద్ర మోడీ బొమ్మ ముద్రించాలన్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రం లో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో బిజెపి పార్టీ మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల మహేందర్ అధ్యక్షతన ప్రతి రేషన్ షాపుకు వెళ్లి గత కరోనా కాలం నుండి ఇప్పటివరకు ఒక్క రూపాయి తీసుకోకుండా పేదలకు ఉచితంగా రేషన్ బియ్యం బిజెపి కేంద్ర ప్రభుత్వం అందజేస్తుంది అని తెలిపే కార్యక్రమాన్ని బుధవారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర నాయకులు మాజీ కౌన్సిలర్ ముత్యాల భాస్కర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత గత మూడున్నర సంవత్సరాల నుండి పేదలకు కేంద్ర ప్రభుత్వం తరఫున నరేంద్ర మోడీ ఉచితంగా అందజేయడం జరుగుతుంది. ఏదైతే కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని చెబుతున్నారో అందులో వారి వాటా ఎంత.? అనేది వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. రేషన్ షాపులలో పంపిణీ చేసే సన్న బియ్యంలో కేంద్ర ప్రభుత్వం మాట 90 శాతం ఉంటే రాష్ట్ర ప్రభుత్వం వాటా పది శాతం మాత్రమే అన్నారు. రేషన్ షాపులు ఇచ్చే సన్నబియ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కేవలం 10 శాతం మాత్రమే వాటాతో పూర్తి బియ్యం హామీ ఇస్తున్నట్లు ప్రచారం చేస్తున్నారని, ఇది ఓటు బ్యాంకు ప్రచారం మాత్రమే అని ప్రజలు నమ్మాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రోటోకాల్ ప్రకారం ఫ్లెక్సీలలో కానీ, అధికారికంగా గాని నరేంద్ర మోడీ ఫోటో పెట్టాలని సూచించారు. మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల మహేందర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం కింద ప్రతి పేదవాని ఇంట్లో సన్న బియ్యం ఉండాలని, పేదవాని కడుపు నింపాలని, ప్రతిరోజు పండగ కావాలి అన్నదే బిజెపి నినాదం అని భారతీయ జనతా పార్టీ ప్రజలకు ఎప్పుడు అండగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు సూరంపల్లి కాళిదాస్, మున్సిపల్ దళిత మోర్చా అధ్యక్షులు నౌసు దాసు, యువ మోర్చా జనరల్ సెక్రెటరీ ఆకుల సంతోష్, జిల్లా యువర్ మోర్చా సెల్ కన్వీనర్ శశిధర్ రెడ్డి, భూత్ అధ్యక్షులు వనం రాజు, శివ, గోపి, సురేష్, సాయి రామ్, లడ్డు, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# రామోజీ ఫిల్మ్ సిటీ కబ్జాలో ఉన్న ప్రతి కుటుంబానికి ఇంటి స్థలాన్ని కేటాయించాలి.






**-సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య.**

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ ఇబ్రహీంపట్నం మండల సమితి సమావేశం మండల కార్యదర్శి మొలుగు నర్సింహా అధ్యక్షతన రాయపోల్ గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య హాజరై ప్రసంగిస్తూ వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి గా వున్నప్పుడు పోల్కంపల్లి, నాగనపల్లి, రాయపోల్, ముక్కునూర్ గ్రామాల్లోని ఇండ్లు లేని నిరుపేదలకి ఇప్పుడు రామోజీ ఫిల్మ్ సిటీ కబ్జాలో వున్న సర్వే నెంబర్ 189/1,203 లలో ప్రతి కుటుంబానికి 60 గజాల ఇంటి స్థలాన్ని కేటాయించారన్నారు. ఇప్పుడు ఆ భూమి రామోజీ ఫిల్మ్ సిటీ ఆదీనంలో అక్రమ కబ్జాలో ఉందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు రామోజీ ఫిల్మ్ సిటీలో లక్ష నాగళ్ళతో ఫిల్మ్ సిటీని దున్ని పేద ప్రజలకి పంచుతానన్న కెసిఆర్ మాటలకే పరిమితమ య్యారన్నారు. ఇప్పుడు ప్రజాప్రభుత్వం అని చెప్పు కుంటున్న రేవంత్ సర్కార్ కూడా ఈ భూమి ని కబ్జా కోరుల నుండి విముక్తి చేయకుంటే గత పాలకుల కి మీకు తేడా లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, రాష్ట్ర సమితి సభ్యులు కావలి నర్సింహా మాట్లాడుతూ ప్రభుత్వం కేటాయించిన ఇంటి స్థలాలను వెంటనే పేద ప్రజలకి ఇచ్చి పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేసారు, లేనిపక్షంలో వేలాది మందితో గుడిసెలు వేయించి భూపోరాటం నిర్వహిస్తామని అన్నారు. ఈ విషయంలో స్థానిక శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి స్పందించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పేదలకి ఇండ్ల పెట్టాలిప్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కన్వీనర్ ముత్యాల యాదిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యురాలు పోచమోని నీలమ్మ, ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి మొలుగు నర్సింహా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శివరాల లక్ష్మయ్య, నాయకులు బండ నర్సింహా, హనుమండ్ల శ్రీహరి, అంజయ్య, సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల స్వాధీనం ఆపాలి







**-విద్యార్థులపై నిర్బంధం, లారి చార్జీ దుర్మార్గ చర్య,**
**- ఏఐఎస్ఎఫ్ - ఎస్ ఎఫ్ ఐ- పిడిఎస్ యు -జార్జి రెడ్డి పిడిఎస్ యు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సీఎం దిష్టిబొమ్మ దగ్ధం.**

అక్షర విజేత ఖమ్మం:

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూముల్ని స్వాధీనం చేసుకొని దౌర్జన్యం పూరిత వాతావరణాన్ని విశ్వవిద్యాలయాల్లో కల్పించడం అప్రజా స్వామీకం చర్య అని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్ , పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి మస్తాన్. పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు మంద సురేష్ లు ప్రభుత్వం డిమాండ్ చేశారు స్థానిక యూనివర్సిటీ అనుబంధ పీజీ కళాశాల నుంచి ఇల్లందు క్రాస్ రోడ్ వరకు ర్యాలీ నిర్వహించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. విశ్వవిద్యాలయాల్లో ప్రజాస్వామ్య వాతావరణాన్ని కల్పించాల్సినపోయి విద్యార్థుల పైన ధమనకాండను ప్రదర్శించడం బాధాకరమన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీకి చెందిన 400 ఏకరాల భూములను వేలం వేయాలని తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకంగా విద్యార్థులు పోరాడుతున్నా విద్యార్థులపై లాఠీ చార్జి చేయడం తగదన్నారు కార్పోరేట్ శక్తులకు భూములను అప్పజెప్పే ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందన్నారు హెచ్.సి.యు. భూములను అమ్మేందుకు అక్కడ అడవులను చదును చేయాలనే పేరుతో బుల్డోజర్, జెసిబిలను దింపి చెట్లను తొలగించే కార్యక్రమం చేపట్టింది. అన్నారు విద్యార్థలపై నిర్బంధాన్ని ప్రయోగించటం, పోలీసు బలగాలతో యూనివర్సిటీని నిర్బంధించటం దుర్మార్గపు చర్య అన్నరూ సెంట్రల్ యూనివర్సిటీ భూములు స్వాధీనం చేసుకోవాలని ఆలోచనను విరమించుకొని విశ్వవిద్యాలయాల్లో ప్రజాస్వామ్య వాతావరణ కల్పించి విద్యార్థులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తి వేయాలనీ వామపక్ష విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు సుధాకర్ శివ మనోజ్ రాజు. అజయ్ సాగర్ బాను సాయి వినోద్ ప్రతాపు గణేష్ గోపి తదితరులు పాల్గొన్నారు...

# మండల పరిధిలో పలు ఇసుక రీచ్ లను పరిశీలించిన అధికారులు

అక్షర విజేత బోనకల్, :

ఖమ్మం ఆర్డిఓ ఆదేశాల మేరకు మండల పరిధిలోని వైరా ఏరు పరివాహక గ్రామాలైన,బ్రాహ్మణపల్లి రాయన్నపేట కలకోట మోటమర్రి గ్రామాలలో రీచ్ నందు ఇసుక లభ్యత గురించి బుధవారం మైనింగ్ ఇన్స్పెక్టర్ సంతోష్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ మైథిలి,మండల సర్వేయర్ కృష్ణమూర్తి లు కలిసి పరిశీలించారు.ఇందిరమ్మ ఇండ్లతో పాటు ప్రభుత్వ పనులకు ఇసుక అవసరం మేరకు పరిశీలించినట్లు అధికారులు తెలిపారు.



# సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో బహుజనులు ఐక్యంగా ఉద్యమించాలి

**-గౌడ సంఘం రాష్ట్ర నాయకులు అమరగాని వెంకన్న గౌడ్.**



అక్షర విజేత ఖమ్మం :

సమసమాజ స్థాపన కోసం సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో బహుజనులు ఐక్యంగా ఉద్యమించాలని గౌడ సంఘం రాష్ట్ర నాయకులు అమరగాని వెంకన్న గౌడ్ పిలుపునిచ్చారు . బుధవారం సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా ట్యాంక్ బండ్ వద్ద గల పాపన్న గౌడ్ విగ్రహానికి గౌడ ప్రముఖులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అమరాగాని వెంకన్న గౌడ్ మాట్లాడుతూ 17వ శతాబ్దంలోనే దక్కన్ కోటపై మొదటిసారిగా బహుజన రాజ్యాన్ని స్థాపించిన పోరాట యోధుడు సర్వాయి పాపన్న గౌడ్ అని ఆయన అన్నారు . కుల , మత , వర్గ విభేదాలు లేని సమాజం కోసం సుమారు 350 ఏళ్ల క్రితమే పాపన్న గౌడ్ కృషి చేశాడన్నారు . గౌడ కులంలో జన్మించి ఆదిపత్య కులాల యొక్క అధికారాన్ని , బానిసత్వాన్ని దిక్కరించి దళిత బహుజనలను రాజ్యాధికారం వైపు నడిపిన తొలి బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని ఆయన సేవలను కొనియాడారు . సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో గౌడ సోదరులంతా ఐక్యంగా ముందుకు పోవాలన్నారు . ఈ కార్యక్రమంలో గౌడ మరియు గోపా ప్రముఖులు బోడపట్ల వెంకన్న గౌడ్ , బిచ్చాల తిరుమలరావు గౌడ్ , డా.బొల్లికొండ శ్రీనివాసరావు గౌడ్ , డా.కేసగాని రాజశేఖర్ గౌడ్ , పోతగాని కృష్ణారావు గౌడ్ , ఊడుగు శ్రీనివాసరావు గౌడ్ , మారగాని సుదర్శన్ గౌడ్ , తోడేటి దుర్గ ప్రసాద్ గౌడ్ , నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్ , తాళ్లపల్లి రామకృష్ణ గౌడ్ , తోలుపునూరి దానయ్య గౌడ్ , పెద్దపోలు వెంకటేశ్వర్లు గౌడ్ , మారగాని పూర్ణచంద్రరావు గౌడ్ , చేబ్రోలు ఇంద్రసేన గౌడ్ , కప్పల మధు గౌడ్ , సింగం జనార్ధన్ గౌడ్ , బండి నాగేశ్వరరావు గౌడ్ , వీరేందర్ గౌడ్ , బాలకృష్ణ గౌడ్ , కుమిలి శ్రీనివాసరావు గౌడ్ , ఆంజనీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు .

# నేలకొండపల్లి మండలం కొరట్లగూడెం లో సన్నబియ్యం పథకం ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు

అక్షర విజేత నేలకొండపల్లి



కొరట్లగూడెం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ దుకాణం లో సన్నబియ్యం అందించే పథకం ప్రారంభం కార్యక్రమంలో బచ్చలకూరి నాగరాజు పాల్గొన్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేదల ప్రగతి కోసం పని చేస్తోందన్నారు. ఇప్పటికే రైతులకు రుణమాఫీ,200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం లాంటి పథకాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం తాజాగా రేషన్ షాపుల్లో సన్నబియ్యం అందించే పథకాన్ని ప్రారంచిందని ఆయన తెలిపారు.గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం మాటలకే పరిమితమైంది తప్ప ప్రజల కోసం చేసిందేమీ లేదని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని నాగరాజు పేర్కొన్నారు. ప్రజల కోసం పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ని ప్రజలు ఆశీర్వదించాలని ఆయన అన్నారు.

# చదువుల తల్లి సరస్వతీ దేవి విగ్రహావిష్కరణ



అక్షర విజేత ఎర్రుపాలెం:

ఎర్రుపాలెం మండల పరిధిలోని మీనవోలు గ్రామం జడ్పిటిఎస్ హైస్కూల్ ఆవరణలో పూర్వ విద్యార్థి కీర్తిశేషులు అమరా జనార్ధన్ రావు జ్ఞాపకార్థం వారి కుమారుడు అమరా శ్యామ్ ఆర్థిక సహాయంతో సరస్వతీ దేవి విగ్రహాన్ని మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు చేతుల మీదగా బుధవారం విగ్రహావిష్కరణ చేశారు. ఎంఈఓ మురళీమోహన్రావు సరస్వతి దేవికి పూలదండలు వేసి వందన సమర్పణ చేశారు. చదువుల తల్లి సరస్వతిని ప్రతి విద్యాలయాలలో నిర్మించుకోవటం వలనవిజ్ఞానం పెంపొందించుకోవచ్చని బండారు నరసింహారావు పేర్కొన్నారు .కార్యక్రమంలో అమరా జగన్మోహన్రావు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు,విద్యార్థిని, విద్యార్థులు,స్థానికులు పూర్వ విద్యార్థులు,గ్రామ పెద్దలు పలువురు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# ప్రమాదం లో మృతిచెందిన కుటుంబ సభ్యులను పరామర్శించిన తహసిల్దార్



అక్షర విజేత బోనకల్ :

రంజాన్ పండగ రోజున ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందిన ఆళ్లపాడు గ్రామానికి చెందిన పటాన్ యూసఫ్ ఖాన్,పఠాన్ కరిముల్లా యొక్క కుటుంబ సభ్యులను బుధవారం మండల తహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్,మండల వ్యవసాయ శాఖ అధికారి పసునూరి వినయ్ కుమార్,ఆర్ఐ మైథిలి లు పరామర్శించి,వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఒకేరోజు ఒకే ఇంట్లో కుటుంబానికి చెందిన ఇతర పెద్ద దిక్కులను కోల్పోవడం చాలా బాధాకరమని అన్నారు,కరిముల్లా య్నొక్క కుమారులకు ధైర్యం చెప్పి,మంచిగా చదువుకోవాలని సూచించారు, పఠాన్ కరిముల్లా రైతు బీమా కలిగి ఉండడంతో అతనికి వచ్చే ప్రమాద బీమా అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు,ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మర్రి తిరుపతిరావు, పఠాన్ కరిముల్లా సోదరులు కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## స్వామివారిపాదాలకు అష్టోత్తర కలశాభిషేకం



**అక్షర విజేత ఎర్రుపాలెం:**

కలయుగ దైవము జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ప్రాతః కాల అర్చనలు అభిషేకం అనంతరం స్వామివారి సన్నిధిలో బుధవారం గోపూజ నిర్వహించారు. ఉదయం 10 గంటలకు స్వామివారికి కలిసస్థాపన చేసి పాదములకు అష్టోత్తర కలశాభిషేకం నిర్వహించారు. శ్రీవారు ఈ కొండపై వెలసినారు అనుటకు సాక్షి భూతమైన పరమ పవిత్ర పాదములకు పంచామృతములు, పండ్ల రసములతో అభిషేకించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. బ్రహ్మోత్సవాలకు వచ్చిన భక్తులందరికీ అన్నదానం చేశారు.సాయంత్రం 6 గంటల నుండి పద్మావతి అలివేలు మంగ సమేతుడై శ్రీవారు గజవాహనపై ఊరేగింపుగా బయలుదేగా గ్రామస్తులు కోలాట బృందములు వారు గోవింద నామస్మరణ మధ్య గిరి ప్రదర్శన వైభవంగా నిర్వహించారు.కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, ఆలయ పర్యవేక్షకురాలు విజయ కుమారి, ప్రధానార్చకులు మురళి మోహన్ శర్మ, అర్చకులు రాజీవ్ శర్మ, ఆలయ వేద పండితులు,అర్చకులు, సిబ్బంది, గ్రామస్తులు, భక్తులు, శ్రీ వెంకటేశ్వర కోలాటం బృందం గిరి ప్రదర్శనలో పాల్గొని కనువిందు చేశారు

## రాంగ్ రూట్ ప్రయాణం... ప్రమాదాకారం




### -రహదారి ప్రమాదాల ప్రత్యేక నియంత్రణకు చర్యలు
### -ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**

రహదారి ప్రమాదాల నియంత్రణకు ప్రతి ఒక్కరు సహకరించాలని సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం సూచించారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో వాహన చోదకులకు రాంగ్ రూట్ ట్రాఫిక్ నిబంధనలు పలు వాటిపై ఎస్సై ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ మాట్లాడుతూ.. వాహనాల రద్దీ రోజురోజుకూ పెరుగుతున్నందున ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా వాహనదారులు నిబంధనలు పాటించాలని ఎస్ఐ తెలిపారు. జాతీయ రహదారిపై రోడ్డు వెడల్పు పనులు జరుగుతున్నందున రాంగ్ రూట్ ప్రయాణలు అసలు చేయవద్దని వాహన చోదకులకు సూచించారు.నిబంధనలు అతిక్రమిస్తే జరిమానాలు తప్పమన్నారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రతిఒక్కరూ నిబంధనలు పాటించాలని కోరారు.గత పది రోజుల్లో రాంగ్ ప్రయాణం చేసిన 150 మంది వాహన చోదకులకు జరిమానాలు విధించడం జరిగిందని తెలిపారు.

## పేదల ఆకలి తీర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది..
### -టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ పాలడుగు పరుశురాం మాదిగ.



**అక్షర విజేత సూర్యాపేట పత్రినిధి**

రాష్ట్రంలో నిరుపేదల ఆకలి తీర్చుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలంతా రుణపడి ఉన్నారని సన్న బియ్యం పంపిణీ చరిత్రలో నిలిచిపోయేదని టి పి సి సి ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ పాలడుగు పరశురాం మాదిగ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో నిరుపేదల ఆకలి తీర్చేందుకు ఆహార భద్రత పథకాన్ని ప్రవేశపెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి సన్న బియ్యం పంపిణీతో మరో నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టిందనారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో నిరుపేదలకు కనీసం రేషన్ కార్డులను కూడా పంపిణీ చేయలేదని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిపూర్తయ్యేలోపు నూతన రేషన్ కార్డులను సిద్ధం చేయడంతో పాటు పేదల కోసం సన్నబియాని సైతం పంపిణీ చేస్తుందన్నారు. ప్రతిపక్షాలు ప్రభుత్వంపై బురదజల్లే ఆలోచన మాని సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధికి సహకరించి ముందుకు రావాలన్నారు. గత ప్రభుత్వం దొడ్డు బియ్యం పేరుతో అక్రమ దందాకు పరోక్షంగా సహకరించేలా పాలన సాగిస్తే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేసి రేషన్ బియ్యం అక్రమ రవాణాకు చెక్కు పెట్టిందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రజా పాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు కార్యక్రమంలో అనంతుల రమేష్, కోతి నాగయ్య, కంచర్ల నాగమ్మ పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్





**అక్షర విజేత పటాన్చెరువు**

రాష్ట్ర ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా అందిస్తున్న సన్నబియ్యాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. రామచంద్రపురం డివిజన్ పరిధిలోని ఎస్ఎన్ కాలనీలో గల రేషన్ దుకాణంలో ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, భారతీ నగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, తహసిల్దార్ సంగ్రామ్, పరమేశ్ యాదవ్, పర్స శ్యామ్ రావు, ఐలేష్, రాజు, మవీన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.




# ప్రజా నాయకుడికి మంత్రి పదవి ఇవ్వాలి.





### -మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని నిరాహార దీక్ష చేపట్టిన ఉక్కుల అశోక్.

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై నిరంతర కృషి చేస్తున్న రెడ్డి రంగారెడ్డి కి మంత్రి పదవి ఇవ్వాలంటూ ఉక్కుల అశోక్ మాదిగ నిరాహార దీక్ష చేపట్టారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ శేరిగూడలో స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర పారా మెడికల్ వైద్యుల ఐక్యవేదిక అధ్యక్షులు ఉక్కుల అశోక్ మాదిగ బాబాసాహెబ్ అంబేద్కర్ కు జ్యోతిరావు పూలేకు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నిరాహార దీక్షకు చెప్పటారు. శేరిగూడ గ్రామం మాజీ సర్పంచ్ గుజ్జ నరసింహారెడ్డి, నిరాహార దీక్ష చేపట్టిన ఉక్కుల అశోక్ కు మద్దతు తెలుపుతూ, పూలమాల వేసి దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా అశోక్ మాదిగ మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా నుంచి ఎమ్మెల్యే గా 40 వేల మెజారిటీతో గెలిచిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని గతంలో ఎల్బీనగర్ ఎమ్మెల్యేగా ప్రజా క్షేత్రంలో నిలిచిన వ్యక్తి, ప్రజలకు అందుబాటులో చేరువలో ఉండి ప్రజా సమస్యలపై నిరంతరం పనిచేసిన వ్యక్తి మల్ రెడ్డి రంగారెడ్డి ప్రజలకు ఏ సమస్యలు ఉన్న అవలీలంగా పరిష్కారం చేసినటువంటి ఎమ్మెల్యేకు ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని ఆయనకు మంత్రి పదవి ఇవ్వాలని ఉక్కుల అశోక్ కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.పి పిఎంపి డాక్టర్లు పాల్గొని దీక్షకు మద్దతు పలికారు.

## సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యం





**అక్షర విజేత మల్యాల కొండగట్టు**

మల్యాల మండలం నూకపెల్లి గ్రామంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెల్లరేషన్ కార్డు పై అందజేస్తున్న సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత,ఆర్డిఓ మధుసూదన్ గౌడ్ లతో కలిసి ప్రారంభించారు. ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో కూడా రేషన్ కార్డుపై సున్నం బియ్యాన్ని అందించడం లేదని,ఇచ్చిన మాట ప్రకారం ఈ పథకాన్ని తెలంగాణలోని ప్రారంభించామని తెలిపారు. కార్యక్రమంలో మండలానికి చెందిన 48 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు.మద్దుట్ల గ్రామంలో 10 వార్డులో నీటి కొరత సమస్య ఉందని గ్రామస్తులు తెలపడంతో నూతనంగా కొత్త బోరు వేయించి మోటారు ఏర్పాటు చేయించి ఎమ్మెల్యే సత్యం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మునిందర్,ఎంపిడిఓ స్వాతి,ఆర్ఐ తిరుపతి,సిఐ రవి నీలం,ఎస్ఐ నరేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగ ఆనందరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి,మాజీ దారం ఆది రెడ్డి,లక్ష్మారెడ్డి,యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శనిగారపు తిరుపతి,సింగల్ విండో చైర్మన్లు రామలింగ రెడ్డి,చంద్రశేఖర్,చెవులమద్ది శ్రీనివాస్,చిట్టం భూమయ్య,చెట్పల్లి నరేష్,మహిపాల్ రావు,కనకట్ల జలంధర్,స్వామి రెడ్డి,ముప్పరపు సాగర్,నక్కనిల్,ప్రకాష్ రెడ్డి,నాగులపేట సంజీవ్ కొండబత్తిని అనిల్,పోతాని రవి,హరినాథ్,ముద్దం శ్రీనివాస్,మరి లక్ష్మణ్,ప్రసాద్,రమేష్, వెంకటేష్,బాబు, మోహన్,బండి రవి,బివి రమణ,ఎండి మామ్ కమలాకర్,దిండు ప్రవీణ్,చందు,అరుణ్,మల్లేశం కార్యకర్తలు లబ్ధిదారులు ప్రజలు పాల్గొన్నారు.







# మహిళలు ఆర్థికంగా ఎదగడానికే వడ్డీ లేని రుణాల మంజూరు.







**-పదిమందికి ఉపయోగపడే విధంగా ఎదిగిన స్వయం సహాయక సంఘాలు.**

**-వడ్డీ లేని రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి.**

**-రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి,మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**

అక్షర విజేత ములుగు ప్రతినిధి:

ములుగు: మహిళలు ఆర్థికంగా ఎదగడానికి పలు వ్యాపారాలు చేసుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను మంజూరు చేస్తున్నదని, నేడు స్వయం సహాయక సంఘాలు 10 మందికి సహాయపడే విధంగా ఎదిగాయని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ప్రతి ఇంట్లోని మహిళా చేతిలో పది రూపాయలు ఉంటే ఆ కుటుంబంతో పాటు ఆ గ్రామం బాగుంటుందని అభిప్రాయ పడ్డారు. బుధవారం గోవిందరావుపేట మండలం, చల్వాయి గ్రామంలో స్వయం సహాయక సంఘాల మహిళలచే నిర్వహించిన సమావేశం అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జ్, డి ఆర్ డి ఓ సంపత్ రావు అధ్యక్షతన జరిగే ముఖ్య అతిథులుగా భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, సెర్ఫ్ సీ ఈ ఓ దివ్య, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ, ఇప్పటివరకు 250 వందల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు అందించామని, రాష్ట్రంలో 67 లక్షల మంది డ్వాక్రా గ్రూప్ మహిళలు ఉన్నారని తెలిపారు. గత 30 సంవత్సరాల క్రితం పది రూపాయల పొదుపుతో ఏర్పడిన స్వయం సహాయక బృందాలు నేడు క్రమ శిక్షణతో మెలుగుతూ కోట్లాది రూపాయ లను పొదుపు చేసుకొని అవసరాల కోసం వాడుకుంటు, పది మందికి ఉపాధి కల్పన కోసం తీసుకున్న రుణాలకు ప్రభుత్వం వడ్డీ చెల్లిస్తుందని వివరించారు. ఆర్థిక స్వాలంబన కోసమే రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తున్నదని, వడ్డీ లేని రుణాలను అందించడంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు మహిళల పేరుపైనే అందించడం జరుగుతుందని తెలిపారు. ఇంట్లో నీ ప్రతి మహిళ చేతిలో పది రూపాయలు ఉంటే ఆ కుటుంబానికి ఎంతగానో దోహద పడతాయని, గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని అభిప్రాయ పడ్డారు. ములుగు జిల్లా పర్యాటక ప్రాంతంగా మారడంతో రామప్ప, లక్నవరం, భోగత జలపాతం, సమ్మక్క, సారలమ్మ జాతర, లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం లాంటి ప్రాంతాలలో మహిళలు పలు రకాల వ్యాపారాలు చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు అందించిందని దీంతో మహిళలు ఆర్థికంగాఎదుగుతు న్నారని హర్షం వ్యక్తం చేశారు. మహిళలంతా ఒకే జాతి అని, 15 సంవత్సరాలు నిండిన యువతులను సంఘాలలో చేర్పించిన పక్షంలో వారు సైతం ఆర్థికంగా ఎదుగుతారని అభిప్రాయపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా ఏ మహిళ సైతం కన్నీరు పెట్టకుండా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోదరుడిలా మహిళలకు చేయూత అందిస్తున్నారని, ప్రభుత్వం అందిస్తున్న రుణాలతో మహిళలు అన్ని రంగాలలో ఎదగాలని కోరారు. అనంతరం మంత్రి సీతక్క మహిళ సంఘాలకు చెక్కులను అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, అదనపు పి డి, ఎంపిడిఓ, డి పి ఎం, మహిళ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో ఘనంగా ప్రారంభమైన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ యాత్ర






అక్షర విజేత ఖమ్మం:

ఖమ్మం నియోజకవర్గంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ యాత్ర ఘనంగా ప్రారంభమైంది. ఖమ్మం నగరంలోని 18వ డివిజన్‌లో కార్పొరేటర్ లక్ష్మి మనోహర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం నియోజకవర్గ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కోఆర్డినేటర్, రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి , జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ హాజరై యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్‌రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ%ఔ% యాత్ర ప్రాముఖ్యతను వివరించారు. అంబేద్కర్ పై అమిత్ షా అహంకార పూరిత వ్యాఖ్యలు క్షమించరానివి. అమిత్ షా వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ మరియు యావత్ దేశం తీవ్రంగా ఖండించింది. స్పీకర్ కు, ప్రధాన మంత్రికి చెప్పినా పట్టించుకోలే..గాంధీ విగ్రహం దగ్గర ధర్నా చేసినా పట్టించుకోలే, కాబట్టి నేరుగా ప్రజల ముందుకే తీసుకెళ్ళే ప్రయత్నంగా ఏఐసీసీ ఆదేశాల మేరకు, పీసీసీ సూచనలమేరకు , మంత్రి, ఖమ్మం నియోజక వర్గ ఎమ్మెల్యే తుమ్మల నాగేశ్వర రావు అధ్యక్షతన ఖమ్మం నగరంలో 18 వ డివిజన్ లో యాత్రను ప్రారంభించడం జరిగింది. మనదేశ ఉజ్వల భవిష్యత్తు కోసం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని ప్రజలను కోరారు. బీజేపీ రాజ్యాంగ మార్పు కుట్ర ప్రజలకు తెలియజేయాలి. గత ఎన్నికల్లో 400 ఎంపీ సీట్లు గెలిస్తే రాజ్యాంగాన్ని మార్చే వారు అని అన్నారు. మనకు అహింస, శాంతి సిద్ధాంతాలను అలవరచిన మహాత్ముణ్ణి స్మరించుకుందాం. రాజ్యాంగాన్ని రచించి ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా అందరికి సమాన హక్కులు కల్పించిన రాజ్యాంగ నిర్మాత అంబేత్కర్ ఆలోచనలను కాపాడుకుందాం అని తెలిపారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ%ఔ% రాహుల్ గాంధీ నాయకత్వాన్ని, వారి ఆలోచన విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని పేర్కొన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వారి ఐడియాలజీ, మహాత్మా గాంధీ సిద్ధాంతాలు కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన ప్రయాణానికి మార్గదర్శకాలని, వాటిని సమాజంలో బలంగా ప్రచారం చేయాలని ఆయన సూచించారు. అదే విధంగా, గ్రామ స్థాయి నుంచి మున్సిపాలిటీ స్థాయి వరకు, ప్రతి బూత్, ప్రతి డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసి, అప్రజాస్వామికంగా పాలన సాగించిందని, ఆ అవాస్తవాలను బహిర్గతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ప్రజలకు అవగాహన కల్పించడం ఎంతగానో అవసరమని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టబోయే అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని దుర్గాప్రసాద్ గారు పేర్కొన్నారు. ఏఐసీసీ సందేశం, టీపీసీసీ ఆదేశాలను అనుసరించి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రతి మారుమూల గ్రామంలో ప్రచారం నిర్వహించాలని, ప్రతి కార్యకర్త కంకణబద్ధుడై పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఫాతిమా ముక్తార్ జోహార, జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటి అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా ఏస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, 1 టౌన్ ఇంచార్జి మహ్మద్ ఖాదర్,కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ, పాకాలపాటి విజయ నిర్మల శేషగిరి, మేడావేంకటేశ్వరరావు, జిల్లా గజ్జెల్లి వెంకన్న, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, షేక్ ఖాదర్,బాణాల లక్ష్మణ్, పట్టాభి, షేక్ పాషా, సంపటం నరసింహరావు, కందుల శ్రీనివాస్, ప్రతిభారెడ్డి, చంద్రిక, జ్యోతి, లక్ష్మి, జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ, మడూ రి సైదారావుశివ. కుమార్, షేక్ పాషా, కందుల శ్రీను. తుపాకుల శ్రీను. కృష్ణారెడ్డి. కూరుపాటి ఉదయ్. డివిజన్ ప్రజలు మరియు కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## నైతిక విలువల పెంపు దిశగా విద్య బోధన

### -సూర్యాపేట విద్యా విభాగం ఏప్రిల్ 2 బాల్య దశ నుండే విద్యార్థిని విద్యార్థులలో దేశ సంస్కృతి



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

సాంప్రదాయాలు నైతిక విలువలతో కూడిన విద్యనం అందించాలని త్రిశక్తి వనిత గ్రూపు నిర్వాహకులు పసుపర్తి జ్యోతి కృష్ణమూర్తి కోరారు బుధవారం స్థానికంగా నిర్వహించిన ఈ సమావేశంలో ఈ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శ్రీ సరస్వతి విద్యా నిలయం యాజమాన్యం కమిటీ ఉపాధ్యక్షులు సామాజికవేత్త గుండా రమేష్ కు 16 వేల విలువగల మూడు బీరువాలను విరాళంగా అందజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ కో ఆప్షన్ మాజీ కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్ మరియు గీతా మందిరం అధ్యక్షులు మొరిశెట్టి రామ్మూర్తి సంస్థ ప్రతినిధులు నూనె యుగంధర్ పద్మ సుజాత ఇంకా 150 మంది మహిళలు హాజరు కాగా త్రిశక్తి వనిత గ్రూప్ చేపట్టిన విద్యా వితరణ పట్ల రమేష్ హర్షం వ్యక్తం చేశారు

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వ వర్ధంతి వేడుకలు



అక్షర విజేత రామకృష్ణాపూర్

రామకృష్ణాపూర్ పట్టణంలోని గౌడ సంక్షేమ సంఘం గౌడ కులస్తుల ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది ఈ సందర్భంగా ఆనాటి సర్దార్ సర్వాయి పాపన్న పౌరుషాన్ని గుర్తు చేసుకుంటూ ఆనాటి మొగల్ చక్రవర్తుల పాలనలో బడుగు బలహీనత వర్గాలపై అనుచువేతపై వ్యతిరేకంగా పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గండి కుమార్ గౌడ్,ప్రధాన కార్యదర్శి బొమ్మ భూమయ్యగౌడ్,ఉపాధ్యక్షులు తాళ్ల పెల్లి కుమారస్వామి, నల్లగొండ నర్సింగ్గం గౌడ్,పంజాల సంపత్ గౌడ్ గౌరవ అధ్యక్షులు కంభగోని సుదర్శన్ గౌడ్,నీలం శ్రీనివాస్ గౌడ్,దీకొండ శ్యామ్ గౌడ్, మీడియా ప్రచార కార్యదర్శి తాళ్లపల్లి నరేష్ గౌడ్,కార్యవర్గ సభ్యులు వడ్లకొండ ఐలయ్య, దాసరి స్వరాజ్యం,రాజేందర్,మడ్డి సత్యనారాయణ,నల్లగోని రమేష్ గౌడ్,బొంగోని లక్ష్మీనారాయణ గౌడ్,తదితరులు పాల్గొన్నారు

## ముదిరాజ్ సంఘం యూత్ కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



అక్షర విజేత ఇల్లంతకుంట:

మండలంలోని జవార్ పేట గ్రామంలో బుధవారం ముదిరాజ్ సంఘం యూత్ కార్యవర్గం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గంగాధర వరుణ్ కుమార్,ఉపాధ్యక్షులుగా జెట్టి ఆదర్శ్ కుమార్, కోశాధికారిగా జెట్టి క్రాంతి కిరణ్ ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ ముదిరాజ్ యూత్ కార్యవర్గాన్ని రాబోయే రోజులలో విస్తృతంగా అభివృద్ధి బాటలో ముందుకు తీసుకుపోతామని తెలిపారు. నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ముదిరాజ్ యూత్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. యూత్ సభ్యులకు ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రహీంఖాన్ పేట గ్రామంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం



అక్షర విజేత ఇల్లంతకుంట:

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రేషన్ షాపులలో లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మానకొండూరు నియోజకవర్గం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు ఇల్లంతకుంట మండలంలోని రహీంఖాన్ పేట గ్రామ శాఖ అధ్యక్షుడు బత్తిని నారాయణ ఆధ్వర్యంలో గ్రామంలోని రేషన్ షాపులో లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్బంగా బత్తిని నారాయణ మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీ వల్ల నిరుపేద కుటుంబాలు లబ్ధి పొందుతారు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్నమాట నిలబెట్టుకుంటుంది అన్నారు,పేదల ప్రభుత్వమే కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ దొంతి మల్లయ్య, మాజీ ఏఎంసి డైరెక్టర్ బత్తిని మల్లయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కూస రవీందర్, కముటం కనుకయ్య,నార్ల శ్రీనివాస్,గడ్డమీది వీరేశం, చిక్కుడు వెంకటేష్,కముటం నారాయణ,డీలర్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి సహాయం



**అక్షర విజేత ఇల్లంతకుంట:**

మండల కేంద్రంలో అలియన్స్ క్లబ్ అధ్యక్షులు అల్లాడి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో రాధమ్మ అనే పేద మహిళకు 20కేజీ ల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ఎల్లప్పుడూ సహాయం చేస్తూ అండగా ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమం లో ట్రెజరర్ బండారి నర్సయ్య, సభ్యుడు నార్ల లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## డిల్లీ లో జంతర్ మంతర్ ధర్నాలో మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శివకుమార్ గౌడ్, వేముల మహేష్ గౌడ్ , మామిండ్ల ముత్యాలు యాదవ్, ముల్లి జంగయ్య



**అక్షర విజేత మేడ్చల్ జిల్లా బ్యూరో :**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ తో కలిసి బీసీ బిల్లుకు చట్టభద్దత కల్పించాలని కోరుతూ.. బుధవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నాలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మాజీ డిప్యూటీ మేయర్ శివకుమార్ గౌడ్, బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్ , కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిండ్ల ముత్యాలు యాదవ్, సీనియర్ నాయకులు ముల్లి జంగయ్య యాదవ్, మెరుగు నరేష్ గౌడ్ , మేడ్చల్ నియోజకవర్గ బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ రాష్ట్ర తెల్ల రేషన్ కార్డుల లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ ప్రజా ప్రభుత్వం నిర్ణయం పేదలకు వరం

**-పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం**

**-వర్ధన్నపేట యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం**



**అక్షర విజేత వర్ధన్నపేట**

వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు ఈరోజు ల్యాబర్తి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన వంటి వాగ్దాన ప్రకారం తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు ఈరోజు నుండి సన్న బియ్యం పేద ప్రజలకు అందజేయడం జరుగుతుంది. దేశంలోనే తొలిసారిగా మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి మరియు మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలియజేశారు. సన్న బియ్యం పంపిణీ పేదలకు వరం అని మహిళలు పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని ల్యాబర్తి గ్రామపంచాయతీ లోని రేషన్ షాప్ లో లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగిందని వర్ధన్నపేట యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కుల్ల యాకాంతం తెలియజేశారు.

## గ్రామపంచాయతీ షాపింగ్ కాంప్లెక్స్ వాటర్ ప్లాంట్స్ వేళము

**అక్షర విజేత మల్యాల కొండగట్టు**



జిల్లా పంచాయతీ అధికారి ఆదేశానుసారం మల్యాల మేజర్ గ్రామపంచాయతీకి సంబంధించి షాపింగ్ కాంప్లెక్స్ వాటర్ ప్లాంట్స్ మరియు తై బజార్ డైలీ మార్కెటింగ్ కు 2024-25 సంవత్సరం నిర్వహణ సమయం ముగిసినందున 2025-26 సంవత్సరమునకు గాను ఏప్రిల్ 4వ తేదీన గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉదయం 10:30 కు వేళములు నిర్వహించనైనది.వేలంలో పాల్గొనే వారు గ్రామపంచాయతీకి ఎలాంటి బకాయిలు ఉండకూడదని మరియు వేలంలో పాల్గొనేవారు డిపాజిట్ 10,000 చెల్లించాలని ఈవో శ్రీకాంత్ ప్రకటనలో తెలిపారు.

# హెచ్ సి యు భూముల వేలాన్ని ఆపాలి

**- అక్రమ కేసులు ఎత్తివేయాలి-**

**- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కోలిశెట్టి యాదగిరిరావు డిమాండ్**

**- సిపిఎం ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ వద్ద భారీ రాస్తారోకో.....**



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**

సూర్యాపేట: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలాన్ని ఆపాలని విద్యార్థుల మీద, సిపిఎం నాయకుల మీద పోలీసుల నిర్బంధాన్ని తీవ్రంగా ఖండిస్తున్నమని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరి రావు అన్నారు. సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ సెంటర్ లో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ400 ఎకరాల యూనివర్సిటీ భూమిని అమ్మకానికి పెట్టే ప్రయత్నాలను విరమించాలని డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయాలను, విద్యా వ్యవస్థను బలోపేతం చేయవలసిన దశలో రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని ఆరోపించారు. యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని ప్రభుత్వం వెనక్కు తీసుకుని అమ్మకానికి పెట్టింది. విశ్వవిద్యాలయానికి కేటాయించిన భూమిని అమ్మకానికి పెట్టవద్దని, యూనివర్సిటీ అభివృద్ధికే వినియోగించాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ నాయకత్వంలో గత కొద్ది రోజులుగా విద్యార్థులు పోరాడుతున్నారని అన్నారు. ఉన్నట్టుండి పెద్ద ఎత్తున పోలీసులు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తూర్పు క్యాంపస్‌లోకి బుల్డోజర్లతో ప్రవేశించారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎంపిక చేసిన 400 ఎకరాల స్థలం దాటి తూర్పు క్యాంపస్ స్థలంలో కూడా చదును చేయడం మొదలుపెట్టారని చెప్పారు. ఇది సరైందికాదని ప్రశ్నించిన విద్యార్థులను 60 మందిని అమ్మాయిలతో సహా అరెస్టు చేసి రాత్రి 10 గంటల వరకు మాదాపూర్, రాయ్‌దుర్గ్, గచ్చిబౌలి పోలీస్ స్టేషన్లల్లో నిర్బంధించారని ఆరోపించారు. పోలీసుల దాడిలో ఒక విద్యార్థి తల పగిలిందని,అమ్మాయిల బట్టలు చింపారని రక్తాలు కారే విధంగా గీరారని పైగా మరోసారి ఆందోళన చేయబోమని అంగీకరిస్తూ వీడియో వాంగ్మూలం ఇవ్వాలని చెప్పడం అభ్యంతరకరం అన్నారు. దీనిని వ్యతిరేకిస్తూ సిపిఎం మంగళవారం యూనివర్సిటీ గేటు దగ్గర ధర్నాకు పిలుపుగా సిపిఎం నాయకుల ఇండ్ల మీదికి అర్ధరాత్రి వచ్చి అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు.ప్రజా పోరాటాలను గౌరవిస్తామని ప్రజాస్వామ్య పునరుద్ధరణ తన ఏడవ గ్యారెంటీగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత అప్రజాస్వామికంగా వ్యవహరించడాన్ని ఖండిస్తున్నా రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల పట్టణ కేంద్రాల్లో జరుగుతున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా సూర్యాపేట లో చేయడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం వెంటనే. 400 ఎకరాల భూమి అమ్మకం ప్రయత్నాలను విరమించాలని, విద్యార్థుల మీద కేసులు ఉపసంహరించి అక్రమంగా అరెస్టు చేసిన విద్యార్థులను తక్షణం విడుదల చేయాలని అక్రమ కేసులు ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం సిపిఎం నాయకులను పోలీసులు అరెస్టు చేసి వ్యక్తిగత పూజికత్తుపై విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నె మ్మాది వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు, మట్టి పెల్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ధనియాకుల శ్రీకాంత్, మేకన బోయిన శేఖర్, వీరబోయిన రవి, పులుసు సత్యం, సిపిఎం పార్టీ పట్టణ వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్, సిపిఎం పార్టీ టూ టౌన్ కార్యదర్శి పిండిగా నాగమణి, సిపిఎం పార్టీ రూరల్ మండలం కార్యదర్శి మేరెడ్డి కృష్ణారెడ్డి, నాయకులు మేకన బోయిన సైదమ్మ, నాగిరెడ్డి శేఖర్ రెడ్డి, గుండాల పుల్లయ్య, పందిరి సత్యనారాయణరెడ్డి, నారాయణ వీరారెడ్డి, వట్టె ఎర్రయ్య, దోరేపల్లి రఘు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## దేశ చరిత్రలో సన్న బియ్యం పంపిణీ పథకం చారిత్రాత్మకంగా నిలిచిపోతుంది





**-రేషన్ షాపులో సన్న బియ్యం ను ప్రారంభించిన డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్.**

**అక్షర విజేత కామేపల్లి :**

కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన కొమ్మినేపల్లి 1 రేషన్ షాప్ లో బుధవారం నాడు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఆరు పథకాలను విజయవంతంగా నిర్వహిస్తూ, మేనిఫెస్టోలో లేని రాజీవ్ యువ వికాస పథకం, సన్న బియ్యం పంపిణీ పథకాలను ప్రారంభించటం జరిగిందని, అంతేకాకుండా కొత్త రేషన్ కార్డులను మంజూరు చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 3.86 కోట్ల మందికి సన్న బియ్యం మంజూరు చేయడం దేశ చరిత్రలో చారిత్రాత్మకంగా నిలిచిపోతుందని అన్నారు. ఈ సన్న బియ్యం పథకము వలన బ్లాక్ మార్కెట్లో సైతం బియ్యం రేటు తగ్గిపోయిందని, ప్రభుత్వం ఇచ్చే ఈ సన్న బియ్యం లో పోషక విలువలు పుష్కలంగా ఉన్నాయని, దీనివలన రక్తహీనత సమస్య, క్యాల్షియం లోపం,తో ఉన్నవారికి ఎంతో మేలు చేస్తుందని, చిన్నపిల్లలకు కూడా పౌష్టికాహారం లాగా ఉపయోగపడుతుందని, ఉచితంగా ఇచ్చే ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బానోతు కస్తూరిబాయి, మాజీ ఉపసర్పంచ్ ధరావతు లాలు, రేషన్ షాప్ డీలర్ల జిల్లా కార్యదర్శి బానోతు నరసింహ నాయక్, పిఎసిఎస్ డైరెక్టర్ మేకపోతుల మహేష్, మత్స్యశాఖ అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు, ఎస్ కే రబ్బానీ పాషా శీలం పుల్లయ్య జక్కంపూడి వెంకటేశ్వర్లు, చల్ల మల్లయ్య బండి ఉపేందర్ వల్లం కొండ రాములు, చిర్రా అచ్చయ్య భానోత్ రామచంద్రు, పిట్టల ఉపేందర్, బొమ్మగాని నాగేంద్రబాబు, గుండ్ల వెంకన్న మంద రవి మరియు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో నేషనల్ డిజైన్ సెంటర్ స్థాపనకు కేంద్రం సహకరించాలి

**-మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమాలతో ఆర్థిక వృద్ధి, ఉపాధి అవకాశాల పెంపునకు చేయూతనివ్వండి.**

**-377 నిబంధన కింద పార్లమెంట్ లో ప్రస్తావించిన ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి**

**అక్షర విజేత ఖమ్మం:-**



తెలంగాణలో నేషనల్ డిజైన్ సెంటర్ (ఎన్ డీసీ) స్థాపనకు కేంద్ర ప్రభుత్వం సహకరించాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి కోరారు. 377 నిబంధన కింద ఈ మేరకు బుధవారం లోక్ సభలో ప్రస్తావించారు.కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖల మంత్రిని ఖమ్మం ఎంపీ కోరిన అంశాలు ఇలా.

తెలంగాణ ప్రభుత్వం నూతన ఆవిష్కరణలు, పారిశ్రామిక పోటీతత్వాన్ని ప్రోత్సహించేందుకు నేషనల్ డిజైన్ సెంటర్ నెలకొల్పాలని ప్రతిపాదిస్తోంది. సాంకేతిక పరంగా, హస్తకళలకు కేంద్రంగా తెలంగాణ అనువైన ప్రదేశం. ఎన్ డీసీ ద్వారా పరిశ్రమలు, స్టార్టప్‌లు కళాకారులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ, మరియు పరిశోధన సేవలను అందించే అత్యాధునిక సదుపాయం లభిస్తుంది.ఉత్పత్తి నాణ్యత మరియు మార్కెట్‌ను చేరుకోవడంలో సహాయపడటం దీని లక్ష్యం. తెలంగాణ యొక్క బలమైన చేనేత, వస్త్ర మరియు హస్తకళా సంప్రదాయాలు, పెరుగుతున్న ఐటీ రంగాలతో కలిపి, ఆధునిక నైపుణ్యాలకు వారధిగా, సరైన గమ్యస్థానంగా ఉంటుంది. దీని ఏర్పాటుకు..అవసరమైన భూమి, మౌలిక సదుపాయాలను కల్పించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. తెలంగాణలో ఎన్‌డీ సీ ని ఏర్పాటు చేయడం వల్ల మేక్ ఇన్ ఇండియా, మరియు ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమాలతో ఆర్థిక వృద్ధి, ఉపాధిని పెంపొందించడానికి దోహదం చేస్తాయి అని.. పేర్కొంటూ.. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం పరిశీలించి..సానుకూల నిర్ణయం ప్రకటించాల్సిందిగా కోరారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న 315వ వర్ధంతి వేడుకలు

**-గౌడ సంఘ అధ్యక్షులు రేఖ శ్రీనివాస్ గౌడ్**

**అక్షరవిజేత మరిపెడ**

మరిపెడ మండలంలోని గుండెపుడి గ్రామంలో సామాజిక న్యాయానికై పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్న 315వ వర్ధంతి వేడుకలను గౌడ సంఘ అధ్యక్షులు రేఖ శ్రీనివాస్ అధ్యక్షతనలో బుధవారము సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహావేదికపై ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి అధ్యక్షులుగా పాల్గొన్న బోడ పట్ల సుధాకర్ గౌడ్ వేదికను అనుసరించి మాట్లాడుతూ...మన గ్రామములో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ అనతికాలంలోనే సర్వాయి పాపన్న 315వ వర్ధంతి వేడుకలను జరుపుకోవడం ఎంతో గర్వకారణంగా ఉందని అన్నారు.ఒక మధ్య తరగతి సామాన్య కల్లుగీత కార్మిక కుటుంబంలో జన్మించిన సర్దార్ సర్వాయి పాపన్న సమాజం బాగుండాలని కోరుకున్నాడు,సమాజ శ్రేయస్సుకై మొగలు సైన్యంపై తిరగబడి విజయం సాధించి ప్రజలకు మంచి పాలన అందించాడు వారి స్ఫూర్తిని నెమరు వేసుకుంటూ రాజకీయ సమానత్వంలో సామాజికంగా,ఆర్థికంగా ఎదగాలని అన్నారు.అదేవిధంగా రాజకీయంగా కూడా మన గౌడ్ల కు ఒక ప్రత్యేక స్థానం కల్పించుకోవడంలో ముందుండాలని అన్నారు.ఈ కార్యక్రమములో పెద్ద గౌడ్ బోడపట్ల రవి గౌడ్,ప్రధాన కార్యదర్శి రేఖ ఉప్పలయ్య గౌడ్ యూత్ అధ్యక్షుడు బోడ పట్ల చిరంజీవి గౌడ్,రేఖ ప్రవీణ్ గౌడ్ కమిటీ సభ్యులు రేఖ వెంకన్న గౌడ్,రేఖ నరేష్ గౌడ్,సోమగాని గణేష్ గౌడ్, భయ్యా గణేష్ గౌడ్,సోమగాని శీను గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు కడుపునిండా తిండి పెట్టడమే ప్రభుత్వ ధ్యేయం.









**-అన్నమో రామచంద్ర అనే కాలం పోయింది.**

**-దేశంలోనే సన్నబియ్యం పథకం చారిత్రాత్మకం.**

**-త్వరలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందిస్తాం.**

**-ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాము.**

**-రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ - శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**

**అక్షర విజేత ములుగు ప్రతినిధి:**

ప్రతి నిరుపేద కుటుంబానికి సన్నబియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్రంలో ఏర్పడ్డ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొకటిగా అమలు చేస్తున్నామని, రానున్న రోజులలో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేసి తీరుతామని రాష్ట పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ – శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అన్నారు.పేదలకు కడుపునిండా తిండి పెట్టాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని, 2013 సంవత్సరంలో ఆహార భద్రత చట్టం తెచ్చిన ఘనత మా ప్రభుత్వంనికే దక్కుతుందని అన్నారు. బుధవారం మల్లంపల్లి, ములుగు, వెంకటాపూర్, గోవిందరావుపేట , మండలం లలో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్., జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్, అదనపు కలెక్టర్ మహేందర్ జి లతో కలిసి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాలలో మంత్రి సీతక్క మాట్లాడుతూ, అన్నమో రామచంద్ర అనే కాలం పోయిందని, ధనవంతుడు ఎలాంటి అన్నం తింటున్నాడో పేదవాడు సైతం అదే అన్నం తినాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిందని అన్నారు. ఆహార భద్రత చట్టం తెచ్చి ప్రతి ఒక్కరికి బియ్యం పంపిణీ చేయాలన్న తరహాలోనే ప్రతి వ్యక్తికి పని కల్పించాలని ఉద్దేశంతో పని కోసం హక్కు చట్టం తెచ్చిందని వివరించారు. బ్రిటిష్ వారు మన దేశాన్ని విడిచి వెళుతున్న సమయంలో దేశవ్యాప్తంగా మూడు కోట్ల ఎకరాల్లోనే వరి పంట పండిందని, ఆ సమయంలో తిండి దొరకక గడక, గంజి తాగి జీవించే వారమని అన్నారు. నెహ్రూ, ఇందిరా గాంధీ కాలంలో దేశంలో వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయాలన్న ఉద్దేశంతో అనేక ప్రాజెక్టులను ఏర్పాటు చేశారని, వారు ఏర్పాటు చేసిన ప్రాజెక్టుల నీటితోనే రాష్ట్రంలోని రైతులు రికార్డు స్థాయిలో వరి పంట పండిస్తున్నారని అన్నారు. నెహ్రూ, ఇందిరా గాంధీ కాలంలో గరిబి హఠావో అనే నినాదంతో ప్రతి పేదవాడికి గూడు, గుడ్డతో పాటు బియ్యాన్ని అందించే కార్యక్రమాన్ని చేపట్టారని, వారిని ఆదర్శంగా తీసుకొని నేటి ప్రజా ప్రభుత్వం పాలను కొనసాగిస్తుందని అన్నారు. గతంలో ఇతర దేశాల నుండి మన దేశానికి బియ్యం దిగుమతి చేసుకునే వారమని, నేడు రికార్డు స్థాయిలో పంట పండడం వలన మనమే ఇతర దేశాలకు బియ్యం పంపిణీ చేస్తున్నామని వివరించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సన్న వడ్లు పండించిన రైతులకు 500 రూపాయల బోనస్ అందించడం జరిగిందని, జిల్లాలో ఒక్క రైతుకు కూడా బోనస్ డబ్బులు బాకీ లేమని అన్నారు. గత పాలకులు లక్షల కోట్ల రూపాయల అప్పులు చేయడంతో ఆర్థిక ఇబ్బందులతో ఉన్నప్పటికీ ఒకవైపు అప్పులకు వడ్డీలు కడుతూనే మరోవైపు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నా మని తెలిపారు. ఇప్పటికే మహిళా గ్రూపులకు ఇచ్చిన హామీ మేరకు వడ్డీ రూపాయల ను బ్యాంకులలో జమ వివరించారు. ఉచిత సన్న బియ్యం పంపిణి కోసం ప్రభుత్వం కిలోకు రూ.40 వరకు ఖర్చు చేసింది. ధనవంతులు తినే సన్న బియ్యం ఇక పై పేదలు కూడా తినే రోజులు వచ్చాయని అన్నారు.దేశ చరిత్రలోనే సన్న బియ్యం పంపిణీ పథకం చారిత్రాత్మక మని, ముఖ్యమంత్రి పేదల కోసం మహత్తరమైన పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. రాష్ట్రంలో దారిద్ర రేఖకు దిగువన ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా తినదగిన బియ్యం సరఫరా చేస్తామని, ఈ పథకం పేదల గుండెల్లో నిలిచే పథకమని మంత్రి పేర్కొన్నారు.ఈ పథకాన్ని పేద ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందని మంత్రి వెల్లడించారు.సన్న బియ్యాన్ని పక్కదోవ పట్టించేందుకు డీలర్లు ఎవరైనా ప్రయత్నిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం తప్పదని మంత్రి హెచ్చరించారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేయడమే కాకుండా గురుకుల పాఠశాల లో ప్రభుత్వ పాఠశాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థిని, విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకానికి సైతం సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. అన్నారు.సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలలో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ, గతంలో దొడ్డు బియ్యం పంపిణీ చేయడం వలన ప్రజలు తిండి తినలేకపోయారని, నేడు రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం అర్షించదగ్గ విషయమని అన్నారు.ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న సన్న బియ్యాన్ని ప్రతి ఒక్కరు వాడకం చేసుకోవాలని, వాటిని అమ్ముకోకుండా చూసుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ధనవంతుడు ఎలాంటి ఆహారం తీసుకుంటు న్నారో, అలాంటి ఆహారమే పేద ప్రజలకు అందించాలననే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నదని, ప్రభుత్వం అందిస్తున్న బియ్యంతో ఆహారం తీసుకొని ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, డిసిఎస్ఓ షా ఫైజల్ హుస్సేని, డిసిఎస్ఓ డిఎం రాంపతి, తహసిల్దారులు విజయ భాస్కర్, గిరిబాబు, సృజన కుమార్, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# శ్రీ సర్దార్ సర్వాయి పాపన్నచిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన మంత్రివర్యులు సీతక్క.





**అక్షర విజేత ములుగు ప్రతినిధి:**

ములుగు జిల్లా కేంద్రంలోని సంక్షేమ భవనంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న 315 వ వర్ధంతి కార్యక్రమమునకు రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మంత్రి సీతక్క శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించినారు. ఈ కార్యక్రమంలో బి సి వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి, గౌడ సంఘం సభ్యులు రాజేందర్ గౌడ్, ముంజాల భిక్షపతి, గౌడ కుల సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బహుజనుల కోసం పోరాడి గెలిచిన గొప్ప చక్రవర్తి, యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్





**అక్షర విజేత మేడ్చల్ జిల్లా బ్యూరో :**

మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమం భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గంధమాల ఆనంద్ గౌడ్ మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు మహేందర్ ఘట్కేసర్ మున్సిపల్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.17వ శతాబ్దంలోనే పాపన్న గౌడ్ బహుజనుల కోసం పోరాడారు. నాటి పాలకులను ఎదిరించి, సామాన్యులకు న్యాయం జరిగేలా పోరాటం చేసిన గొప్ప యోధుడని కొనియాడారు. స్వయంగా కొంత రాజ్యాన్ని ఏర్పాటు చేసుకొని పాలన సాగించాన్నారు. నేడు ఆయన ఆశయాల కోసం ప్రతి ఒక్కరు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు బిక్కు నాయక్, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు గొంగల్లా మహేష్,ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్ల ఆంజనేయులు గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ అచ్చిని నరసింహ,ఘట్కేసర్ మండల అధ్యక్షులు బస్వా రాజు గౌడ్, పోచారం మున్సిపల్ అధ్యక్షులు సురేష్ నాయక్, గొంగల్లా బాలేష్,గౌడ సంఘం పెద్దలు సారా శ్రీనివాస్ గౌడ్,బండారి శ్రీనివాస్ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు సురేష్ గౌడ్,మాజీ కౌన్సిలర్ ఆంజనేయులు గౌడ్,పల్లె మధు గౌడ్, పల్లె విజయ్ గౌడ్, జిల్లా ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యుడు శంకర్ ముదిరాజ్, సత్యనారాయణ రెడ్డి,యువ మోర్చా అధ్యక్షులు కొమ్మిడి విక్రాంత్ రెడ్డి, ఉపాధ్యక్షులు అనిల్ గౌడ్, చేలక శ్రీధర్,అశోక్ గౌడ్,బిజెపి నాయకులు,కార్యకర్తలు, గౌడ సంఘం సభ్యులు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు.

# గట్ ఆరోగ్యానికి 5 ఆహార అలవాట్లు



గట్ ఆరోగ్యం మన మొత్తం ఆరోగ్యానికి కీలకం అయినప్పటికీ, చాలా మంది దీన్ని అనుసరించరు. తప్పుడు ఆహార అలవాట్లు గట్ మైక్రోబయోమ్నుగట్ ఆరోగ్యం మన మొత్తం ఆరోగ్యానికి కీలకం అయినప్పటికీ, చాలా మంది దీన్ని అనుసరించరు. తప్పుడు ఆహార అలవాట్లు గట్ మైక్రోబయోమ్ను దెబ్బతీసి అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తాయి. మన జీర్ణ వ్యవస్థలో ఉండే ట్రిలియన్ల బ్యాక్టీరియాలు అంటే గట్మైక్రోబయోమ్ ఆహారాన్ని జీర్ణించుకోవడంలో, రోగనిరోధక శక్తిని పెంచడంలో, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరిచే విధంగా పనిచేస్తాయి. కానీ, కొన్ని ఆహారపు అలవాట్లు గట్ బాక్టీరియాను అసమతుల్యతకు గురిచేస్తాయి. ఇది జీర్ణ సమస్యలు, రోగనిరోధక శక్తి తగ్గిపోవడం, దీర్ఘకాలిక వ్యాధులకు దారి తీస్తుంది. అందువల్ల, మనం తినే ఆహారం గట్ ఆరోగ్యంపై ఎలా ప్రభావం చూపిస్తుందో అర్థం చేసుకుని, సరైన పోషక ఆహార మార్గదర్శకాలను అనుసరించడం చాలా ముఖ్యం. గట్మైక్రోబయోమ్ అనేది శరీరానికి మేలు చేసే బ్యాక్టీరియా. ఇవి జీర్ణ ప్రక్రియను మెరుగుపరిచి, ముఖ్యమైన విటమిన్లను ఉత్పత్తి చేసి, మెటాబాలిజాన్ని నియంత్రించేలా పనిచేస్తాయి. సమతుల్య గట్ బాక్టీరియా ఉండటం వల్ల రోగనిరోధక శక్తి మెరుగుపడుతుంది, శరీరంలో వాపు తగ్గుతుంది. మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరిచేలా పనిచేస్తుంది. కానీ, అసమతుల్య గట్ బాక్టీరియా వల్ల గ్యాస్, మలబద్ధకం, ఇరిటబుల్ బవల్ సిండ్రోమ్ ,, ఊబకాయం, మధుమేహం, డిప్రెషన్ వంటి సమస్యలు రావచ్చు.

### గట్ ఆరోగ్యాన్ని దెబ్బతీసే అలవాట్లు

1. అధిక చక్కెర, ప్రాసెస్డ్ ఫుడ్: అధిక చక్కెర, ప్రాసెస్డ్ ఫుడ్ వల్ల హానికరమైన బ్యాక్టీరియా, ఫంగస్ పెరుగుతాయి. ఇది గట్బాక్టీరియా అసమతుల్యతను కలిగించి జీర్ణ సమస్యలకు దారితీస్తుంది.
2. తక్కువ ఫైబర్ సేవించడం: ఫైబర్ గట్బాక్టీరియాకు ముఖ్యమైన ఆహారం. తక్కువ ఫైబర్ తీసుకుంటే మలబద్ధకం, జీర్ణ సమస్యలు, గట్మైక్రోబయోమ్ అసమతుల్యత ఏర్పడతాయి.
3. ఆర్టిఫిషియల్ స్వీట్నర్స్ అధికంగా వాడటం: ఆస్పార్టేమ్, సుక్రలోస్ వంటి కృత్రిమ చక్కెర పదార్థాలు గట్లో ప్రతికూలంగా ప్రభావితం చేస్తాయి.
4. భోజనానికి సమయపాలన లేకపోవటం: భోజనం స్కిప్ చేయడం, లేదా భోజన సమయాలు పాటించకపోవడం వల్ల జీర్ణ వ్యవస్థ రిథమ్ దెబ్బతింటుంది. ఇది పోషకాల శోషణం తగ్గడానికి, గట్మైక్రోబయోమ్ అసమతుల్యతకు దారి తీస్తుంది.
5. అధిక మద్యం, కాఫీన్ తీసుకోవడం: మద్యం, అధిక కాఫీన్ వల్ల గట్లైనింగ్ నశించిపోతుంది. హానికరమైన బ్యాక్టీరియా పెరిగి జీర్ణ సమస్యలు ఏర్పడతాయి.

### గట్ ఆరోగ్యాన్ని మెరుగుపరిచే పోషక ఆహారాలు

1. ఫైబర్ అధికంగా ఉండే ఆహారం తీసుకోవాలి: ధాన్యాలు, పిండి, పండ్లు, కూరగాయలు తినడం వల్ల మంచి బ్యాక్టీరియా పెరిగి జీర్ణ సమస్యలు తగ్గుతాయి.
2. ప్రోబయోటిక్ ఆహార పదార్థాలను చేర్చుకోవాలి: పెరుగు, లస్సీ, బాజ్రా రోటీ, పెరుగు, ధోక్లా ,, ఇడ్లీ, దోస, ఉత్తపం వంటి ఫెర్మెంటెడ్ ఆహార పదార్థాలు మంచి చేసే బ్యాక్టీరియాను పెంచుతాయి.
3. తగినన్ని ద్రవాలు తాగాలి: తగినన్ని నీరు తాగడం వల్ల జీర్ణప్రక్రియను మెరుగుపరిచి, మలబద్ధకాన్ని తగ్గించి, గట్మైక్రోబయోమ్కు రక్షణ కల్పిస్తుంది.
4. ప్రాసెస్డ్ ఫుడ్, చక్కెర తగ్గించాలి: ప్రాసెస్డ్ ఫుడ్, అధిక చక్కెర తగ్గిస్తే హానికరమైన బ్యాక్టీరియా పెరగకుండా, జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది.
5. నియమిత భోజన సమయాలు పాటించాలి: ప్రతిరోజూ ఒకే సమయంలో భోజనం చేయడం, ఆహారాన్ని బాగా నమలడం వల్ల జీర్ణశక్తి మెరుగవుతుంది. గట్బాక్టీరియా సమతుల్యం ఉంటుంది. గట్ఆరోగ్యం మెరుగుపడితే శరీరం, మనస్సు ఆరోగ్యంగా ఉండి, దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చు. 'ఆరోగ్యకరమైన గట్, ఆరోగ్యకరమైన జీవితం!'. వచ్చేవారం మళ్ళీ కలుద్దాం.

# ఏప్రిల్ మహనీయుల మాసం

**- 11 నుంచి 14 వరకు ఫూలే, అంబేద్కర్ జనజాతర**

**- కులవివక్షపై ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటం**

**- హెచ్‌సీయూ భూముల వేలంపాటను ఆపాలి**

**- కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్‌బాబు డిమాండ్**



హైదరాబాద్ ఏప్రిల్ ఐదున బాబు జగ్జీవన్‌రామ్, తొమ్మిదిన రాంజీగోండు, 11న మహాత్మా జ్యోతిబాఫూలే, 14న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జన్మించారని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్‌బాబు అన్నారు. ఈనెలలో వారి జయంతి కార్యక్రమాలున్నందున ఏప్రిల్‌ను మహనీయుల మాసంగా పాటించాలని ఆయన పిలుపునిచ్చారు. బుధవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం టీపీఎస్‌కే హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో స్కైలాబ్‌బాబు మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్నా దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77 ఏండ్లు గడిచినా రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏండ్లు అవుతున్నా ఇప్పటికీ కులవివక్ష, అంటరానితనం కొనసాగు తున్నదని చెప్పారు. కులవివక్ష 128 రూపాల్లో ఉందన్నారు. చాలా గ్రామాల్లో ఇప్పటికీ గుడిలోకి దళితులకు ప్రవేశం లేదని అన్నారు. నగరాలు, పట్టణాల్లో ఇంటి అద్దె రూపంలో వివక్ష కొనసాగుతున్నదని వివరించారు. శాఖాహారులకు మాత్రమే, ఓసీలకు మాత్రమే అంటూ టులెట్ బోర్డులుంటాయని చెప్పారు. దళితులకు ఇంటి అద్దె ఇవ్వని వారిపై అట్రాసిటీ కేసులను నమోదు చేసి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొన్ని జిల్లాల్లో దళితులకు క్షవరం చేయడం లేదన్నారు. దసరా పండగరోజు జమ్మి ఆకు తెంపనివ్వడం లేదని చెప్పారు. గ్రామాల్లో జరిగే బొడ్రాయి పండగకు దళితులతో నీళ్లు పోయనివ్వడం లేదని అన్నారు. గ్రామాల్లో బోనం తొలుత దళితులు ఎత్తకుండా అగ్రకులాల వారు అడ్డుకుంటున్నారని చెప్పారు. ఆర్టికల్ 14, 15 ప్రకారం కుల వివక్ష, అంటరానితనం నేరమని అన్నారు. రాజ్యాంగం ప్రకారం మనుషులంతా సమానమేనని వివరించారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫారసులు అమలు కావడం లేదని విమర్శించారు. కుల వివక్ష ఎక్కడుంటే కేవీపీఎస్ అక్కడ ఉంటుందన్నారు. ఈనెల ఒకటి నుంచి పది వరకు గ్రామగ్రామాన కుల వివక్షపై అధ్యయనం చేయాలని వివరించారు. ఈనెల 11 నుంచి 14 వరకు ఫూలే–అంబేద్కర్ జనజాతరలను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తామని చెప్పారు. ఈనెల 15 నుంచి 30 వరకు వివక్షకు వ్యతిరేకంగా ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలను చేపడతామని హెచ్చరించారు.